కర్నూలు | నంద్యాల
వార్త
30 జనవరి 2026 శుక్రవారం పేజీలు 4

# సులభంగా.. పంట రుణాలు..!



: మహిళా బృందాలకు 9 శాతం వడ్డీతో రుణాలు

కర్నూలు, జనవరి 29, ప్రభాతవార్త : సహకార బ్యాంకుల ద్వారా రైతులకు సులభంగా, పారదర్శకంగా పంట రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి బ్యాంకు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కేడిసిసి బ్యాంకుకు సంబంధించిన జిల్లా స్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక మహిళా బృందాలకు 9 శాతం వడ్డీ రేటుతో రుణాలు అందించాలని, రైతులకు పంట రుణాలు నిబంధనల మేరకు వేగంగా మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని 43 ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీలు (ప్యాక్స్) పూర్తిస్థాయిలో కంప్యూటరీకరణ సాధించిన అంశాన్ని సమీక్షించారు. కేడిసిసి బ్యాంకు ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సమావేశంలో డీసీసీబీ సీఈవో రామాంజనేయులు మాట్లాడుతూ, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 43 ప్యాక్స్‌లు పూర్తిగా కంప్యూటరీకరణ పూర్తి చేసుకొని జాతీయ బ్యాంకుల మాదిరిగానే సమర్థవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. తక్కువ వడ్డీ రేటుతో ఎక్కువ మొత్తాలకు రుణాలు మంజూరు చేస్తున్నామని, పంట రుణాలు కూడా అందిస్తున్నామని వివరించారు. స్వయం సహాయక మహిళలకు రూ.20 లక్షల వరకు రుణాలు, పండ్ల తోటలకు రూ.2 లక్షల వరకు రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు కూడా మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఇతర బ్యాంకుల మాదిరిగా సర్వీస్ చార్జీలు, ప్రాసెసింగ్ చార్జీలు వసూలు చేయడం లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి డీసీసీబీ సీఈవో రామాంజనేయులు, నాబార్డ్ మేనేజర్ సుబ్బారెడ్డి, జిల్లా సహకార అధికారి వెంకటకృష్ణ, చీఫ్ మేనేజర్ అపర్ణ, ఆప్కాబ్ మేనేజర్ రంగనాథ్, ప్యాక్స్ సీఈవోలు దేవకుమార్, హరినాథ్ రెడ్డి, ఆరిఫ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పల్లీలే.. బంగారమాయెనా..!

## ధర పెరిగింది..! సాగు తగ్గింది..!

వ్యవసాయం ఒక జూదం అని.. ఏ మహానుభావుడు అన్నాడో కానీ.. రైతుకు సరిగ్గా ప్రతి ఏటా అలానే జరుగుతుంది పంట దిగుబడి వస్తే మద్దతు ధర ఉండదు మద్దతు ధర ఉంటే పంట దిగుబడి ఉండదు పై పే చ్చు ప్రకృతి విపత్తులు మార్కెట్ మాయాజాలం సకాలంలో ఎరువుల కొరత లాంటి సమస్యలకు తోడు తమకు సరైన సలహాలు సూచనలు ఇచ్చే అధికారులు కరువు ప్రతి వ్యవసాయ సంవత్సరం ఏదో విధంగా అన్నదాత నష్టపోతు కర్షక వృత్తిని వీడలేక జీవచ్ఛవంలా మారుతున్నాడు ఈ రబీ సీజన్లో పండించిన వేరుశనగకు రికార్డు స్థాయిలో ధరలు ఉన్న సాగు మాత్రం అంతంత మాత్రమే





ఆదోని విద్య జనవరి 29,ప్రభాతవార్త : ఖరీఫ్ సీజన్లో క్వింటాలు 3500 నుండి 4 700 వరకు పలికిన వేరుసెనగ ప్రస్తుతం 13000 మార్కును దాటింది రేటు పెరిగినందుకు సంతోషించాలో సాగు తగ్గినందుకు ఏడవాలో అర్థం కాని పరిస్థితిలో రైతన్న ఉన్నాడు కర్నూలు జిల్లాలోనే అత్యధికంగా వేరుశనగ వ్యాపారం జరిగే మార్కెట్లలో ఎమ్మిగనూర్ మార్కెట్ యార్డ్లో 13 100 క్వింటాలు వేరుశనగ పలికి రికార్డ్ నెలకొల్పింది అలాగే ఆదోని మార్కెట్ యార్డ్ లో 12, 700 ధర పలికి రైతుల పంట పండింది అయితే ప్రతి సంవత్సరం ఈ మార్కెట్ యార్డ్ లకు వే 40000 నుండి 50000 క్వింటాళ్లు మార్కెట్ కు ఈ రవి సీజన్లో వేరుశెనగ పంట అమ్మకానికి వచ్చేది అయితే ఈ ఏడు ఖరీఫ్లో తక్కువ ధర పలకడంతో వేరుశనగ పండించడానికి పెట్టుబడి రెట్టింపు కావడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మల్లారు ఈ రవి సీజన్లో ముఖ్యంగా బోర్లు బావుల కింద చెరువులు లాంటి నీటి వనరులను అందుబాటులో ఉన్నచోట అధికంగా పండించేవారు ఆదోని డివిజన్లో కౌతాళం కోసిగి మంత్రాలయం ఎమ్మిగనూరు గోనెగండ్ల పత్తికొండ దేవన కొండ తదితర ప్రాంతాల్లో అధిక మొత్తంలో వేరుసెనుగను రైతులు సాగు చేస్తారు ఈసారి అన్ని మండలాల్లో కలిపి 16 వేల ఎకరాలకు మించి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ గణాంకాలు తెలుప తున్నాయి వేరుశనగ అధిక మొత్తంలో పండించే రాష్ట్రాలైన గుజరాత్ మహారాష్ట్ర రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో అధిక వర్షాల వల్ల పంట పూర్తిగా దెబ్బతినడంతో వేరుశనగ పంటకు మంచి డిమాండ్ వచ్చింది తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో కూడా ముఖ్యంగా కర్నూల్ అనంతపురం జిల్లాలో అధిక మొత్తంలో వేరుశనగను సాగు చేస్తుండేవారు అనంతపురం జిల్లాలో అత్యధికంగా రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గుచూపుగా కర్నూలు జిల్లా ఆదోని డివిజన్ పరిధిలోని రైతులు అయిన జొన్న మొక్కజొన్న సజ్జ లాంటి పంటల వైపు మొగ్గు చూపడంతో వేరుశనగకు అధిక డిమాండ్ వచ్చిందని వ్యాపార వర్గాలు తెలిపాయి

# ఆలూరు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో.. లంచాల సామ్రాజ్యం..!

: ఇటువైపు చూడని ఏసీబీ అధికారులు

: చెర్రెత్తిపోతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరియు రైతులు



కర్నూలు జిల్లాలోని ఆలూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం అవినీతి కి నిలయంగా మారిందని పలు ఆరోపణ వినిపిస్తున్నా.. ఇటువైపు సంబంధిత అధికారులు చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని రైతులు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆరోపిస్తున్నారు అయితే ఇందులో సబ్ రిజిస్టర్ కన్నా.. సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో పనిచేస్తున్న ఓ అధికారి అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ సబ్ రిజిస్టర్ చెప్పినా కూడా ఆయనకు ముడుపులు లేకుండా..ఫైలు ముందుకు జరుపుకోకపోవడం పలు అనుమానాలు తావిస్తోంది. మరోపక్క ఆలూరు మండలంలో విండో పవర్ మరియు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు అవుతుండడంతో ఆయన కలెక్షన్ మూడు పూలు ఆరు కాయలుగా సాగుతుంది .

ఆలూర్తు జనవరి 29 ప్రభాతవార: ఇక్కడ సామాన్య రైతులు రియల్ ఎస్టేట్ వ్యాపారు వెళితే పనులు అసలు జరగవు. ఆయన సంబంధించిన ఏజెంట్లు ద్వారా వెళ్తే గంటలో పనులు పూర్తి చేసి పంపిస్తున్నారు . ముట్ట చెప్పుతుండడంతో పనులకు ఈజీగా అవుతున్నాయని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. మరో పక్క ఆయన ప్రత్యేకంగా దళారును ఏర్పాటు చేసుకొని ఫోన్ పే గూగుల్ పే ద్వారా అమౌంట్ వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇక సామాన్య రైతులు అక్కడికి వెళ్లారంటే వా ఒక వారం రెండు వారాలు కాదు ఏకంగా నెలలు తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ కాలక్షేపన చేస్తున్నారు . ఇదేమని ప్రశ్నిస్తే మీకు రిజిస్ట్రేషన్ కు సరైన డాక్యుమెంట్లు లేవని అవి తీసుకొస్తే చేస్తాయని చెప్తారు ఆ డాక్యుమెంట్లు తీసుకు వచ్చిన తర్వాత ఇవి కాదు మరో డాక్యుమెంట్ అని మళ్ళా రాయిస్తారు ఇంకా ఆధికారితో విసిగిచ్చిపోయి తప్పని పరిస్థితిలో ఆయనకు మామూలు ముచ్చ ముట్ట చెప్పాల్సి న పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాయ కష్టం పని చేసుకుని బతుకుతుంటే తమ పొలాన్ని తమ పిల్లలకు రిజిస్ట్రేషన్ చేయించడానికి ఇన్ని నియమాలు సంబంధం లేకున్నా నిబంధనలు పెట్టి మమ్ములు విసిగిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఇంత జరుగుతున్న లంచాలు తీసుకుంటున్న ఈ అధికారిపై అవినీతి నిరోధక చట్టం కానీ జిల్లా అధికారులు కానీ ఈయనపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం వల్ల అనుమానాలకు తావతీస్తు ఇటు రైతు సంఘం నాయకులు అటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో.. డీఐజీ తనిఖీలు

: 15 నిమిషాల్లోనే దస్తావేజుల జారీపై సంతృప్తి

: ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులకు సూచనలు



కర్నూలు, జనవరి 29,ప్రభాతవార్త : కర్నూలు మరియు కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్లాట్ బుక్ చేసుకున్న ప్రజలకు నిర్ణీత సమయంలో సేవలు అందుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా స్లాట్ బుక్ చేసుకున్న దరఖాస్తుదారులకు 15 నిమిషాల్లోనే దస్తావేజులు అందజేయడంపై అధికారులు తీసుకుంటున్న చర్యలపై డీఐజీ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు ఎలాంటి ఆలస్యం లేకుండా రిజిస్ట్రేషన్ సేవలు అందేలా సబ్ రిజిస్ట్రార్లు మరియు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖ సేవలకు సంబంధించి ప్రజలకు ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే ముఖ్యమంత్రి కార్యాలయం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్లు శ్రీనివాసరావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

# జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమికొడతారు : గుడిసె కృష్ణమ్మ



కర్నూలు, హాస్పిటల్ జనవరి 29: ప్రభాతవార్త : వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన అవినీతికి మరో నిదర్శనమే తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం అని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ఆరోపించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జరిగిన సిట్ దర్యాప్తులో నిజాలు బయటపడ్డాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కర్నూలులో ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి వినాయక ఘాట్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కృష్ణమ్మ మాట్లాడుతూ, పవిత్రంగా భావించే స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి కోట్లాది మంది హిందువుల మనోభావాలను జగన్ ప్రభుత్వం దెబ్బతీసిందని విమర్శించారు. జగన్ తప్పు చేయకపోతే యాంటిసిపేటరీ బెయిల్ కోసం కోర్టును ఎందుకు ఆశ్రయించారని, నెయ్యి కల్తీపై మాట్లాడొద్దంటూ ఆదేశాలు ఎందుకు తెచ్చుకున్నారని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో భారీగా కల్తీ జరిగిందని ఆరోపించారు. అలాగే టీటీడీలో అన్యమత ప్రచారం, అన్యమత సిబ్బంది నియామకాలు, దేవాలయ సంప్రదాయాల ఉల్లంఘనలు వైసీపీ హయాంలో పెరిగాయని అన్నారు. తిరుమలనే కాకుండా రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో జరిగిన అపవిత్ర ఘటనలకు జగన్ ప్రభుత్వమే కారణమని పేర్కొన్నారు. సిట్ చార్జ్‌షీట్‌లో వెల్లడైన నిజాలపై జగన్ అండ్ కో స్వామివారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు జగన్‌ను రాజకీయంగా తిరస్కరించి రాష్ట్రం నుంచి తరిమికొడతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పూల నాగరాజ్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, విక్రమ్ సింగ్, నాగేశ్వరరావు యాదవ్, కేవీ సుబ్బారెడ్డి, కౌసిక్, ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య.. నీభూములకు..

# చట్టబద్దత దొరికేనా..!?

- అధికారులు వస్తున్నారు కొలతలు వేస్తున్నారు భూములపై నిగ్గుతేల్చడం లేదు
- జిల్లా కలెక్టర్ ఆలయ భూములపై దృష్టిసారించాలి



బండిఆత్మకూరు, జనవరి 29, ప్రభాతవార్త: శివయ్య నీ భూములకు చట్టబద్దత దొరికేదేన్నదని భక్తులు ఎన్నో ఆశలతో ఎన్నోసంవత్సరాలుగా ఎదురుచుస్తున్న అధికార యంత్రాంగం నిరాసే మిగిలిస్తున్నారు. దేవుడి భూములపై చట్టబద్దత కల్పించి ఆలయ అభివృద్ధికి పాటుపడాల్సి న అధికార యంత్రాంగం నిర్లక్ష్యం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే..

నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలం కడమలకాల్వ గ్రామ పంచాయితీలో నల్లమల అటవీప్రాంతంలో వెలసిన నవనందుల్లో ఐదవ నంది అయిన శ్రీవిష్ణునంది దేవస్థానం ఉంది. ఈదేవస్థానానికి చాల ప్రాముఖ్యత ఉంది శివరాత్రి, కార్తీక మాసాల్లో రాష్ట్ర నలుమూలల నుండి వేలాది సంఖ్యలో భక్తులు శివుడిని దర్శించుకుంటారు. అయితే క్షేత్రానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దేవస్థానం అభివృద్ధి కోసం 1973 అప్పటి సర్పంచ్ సత్యనారాయణ అటవీప్రాంతం నుండి 21 ఎకరాలు కేటాయించాలని ధరఖాస్తుచేసుకున్నారు. అయితే అప్పటి ఫారెస్టు అధికారులు జీవో నం.350 ప్రకారం 16569/1973 ఒక ప్రొసిడింగ్‌లో అవార్డు నం. కేటాయించి 21 ఎకరాలు దేవస్థానానికి అప్పగించారు. అయితే దేవస్థానానికి అప్పగించిన 21 ఎకరాలకు దేవాదాయశాఖ, రెవిన్యూ శాఖ నిర్లక్ష్యం కారణంగా అటవీ అధికారులు అప్పచెప్పిన భూములను స్వాధీనం చేసుకోవడంలో విఫలమయ్యారు. దీని కారణంగా క్షేత్రాభివృద్ధి వెనకబడిపోయింది. మనిషికి కష్టం వస్తే భగవంతుడికి చెప్పుకుంటే కష్టాలు తొలగిపోతాయి. కానీ భగవంతుడికే కష్టం వచ్చినప్పుడు ఆ సమస్యలు ఏవరు పరిష్కరించాలో తెలియక భక్తులు తల్లడిల్లిపోతున్నారు. ఆరోజు అధికార యంత్రాంగం దృష్టిసారించి ఉంటే నేడు గుడి ఎంతో సర్వాంగ సుందరంగా సకల సౌకర్యాలతో కల కల లాడుతుండేది. కడమలకాల్వ గ్రామ

# టిడిపిలో చేరిన.. వైసీపీ నేతలు



ప్యాపిలి జనవరి29 ప్రభాతవార్త: ప్యాపిలి మండలంలోని ఎస్.రంగాపురం గ్రామానికి చెందిన దాదాపు 30 కుటుంబాలు కలచట్ల బత్తుల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యులు మరమేశి వరస్వామి, వసంత్, నాగరాజు, వెంకటేష్, హరికృష్ణ, మల్లికార్జున, శ్రీను, వెంకట్రాముడు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన గ్రామస్థులకు గురువారం ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కండువాలను కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే ప్రజలు పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా.. వారోత్సవాలు

: ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్




కర్నూలు, హాస్పిటల్ జనవరి 29 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిలుపునిచ్చారు. 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ నుంచి రాజ్ విహార్ వరకు నిర్వహించిన వాక్‌థాన్‌ను కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్ట్ ధరించకపోవడం వంటివే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. జిల్లా ఉపరవాణా కమిషనర్ ఎస్. శాంత కుమారి మాట్లాడుతూ.. శిక్షణతో భద్రత – సాంకేతికతతో పరివర్తన.. నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈవాక్‌థాన్‌లో జిల్లా అధికారులు, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు, సుమారు 700 మంది విద్యార్థులు పాల్గొని రహదారి భద్రతపై నినాదాలు చేశారు.

# శ్రీశైల మల్లన్న సేవలో ఎమ్మెల్యే బుడ్డా



శ్రీశైలంప్రాజెక్టు, జనవరి29, ప్రభాతవార్త మల్లన్న దర్శనార్థమై గురువారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాస రావు, అర్చకులు,సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చెసుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనము వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు. తదుపరి ఆలయ ఈఓ ఎం.శ్రీనివాస రావు శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు అందజేసి.. చిత్రపటంను భహుకరించారు.

**కల్తి నెయ్యి అని నిగ్గుతెల్చారు:** గత ప్రభుత్వ హయంలో తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తి నెయ్యి వాడిన మాట వాస్తవవే అని సిట్,సిబిఐ నిగ్గు తెల్చిందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి స్పష్టం చేసారు. శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల దర్శనానంతరం విలేఖర్లతో మాట్లాడారు. నిజం తెలినా వైసిపి నాయకులు బుకాయింపు తగ్గడం లేదని మండిపడ్డారు.



# తిరుపతి లడ్డుపై.. హైకోర్టు స్పష్టత



- నిజాలు వెలుగులోకి..

కర్నూలు అర్బన్ జనవరి 29 ప్రభాతవార్త : తిరుపతి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం పై కావాలనే జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై హైకోర్టు చేసిన కీలక వ్యాఖ్యల నేపథ్యంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, స్టేట్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి వెంకటరమణ కాలనీ లోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గర మాట్లాడుతూ లడ్డూ పవిత్రతకు భంగం కలిగినట్లు ఎలాంటి ఆధారాలు లేవని హైకోర్టు స్పష్టంగా పేర్కొనడం సత్యానికి నిదర్శనమని ఆయన తెలిపారు. లడ్డూ తయారీ, నాణ్యత, శుద్ధత విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఎప్పుడూ రాజీపడలేదని, కోట్లాది భక్తుల విశ్వాసాన్ని కాపాడేందుకే న్యాయస్థానం స్పష్టమైన దిశానిర్దేశం చేసిందని మోహన్ రెడ్డి తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం తిరుపతి లడ్డూ పై అపోహలు సృష్టించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. హైకోర్టు వ్యాఖ్యలతో అసత్య ప్రచారాలకు పూర్తిగా చెక్ పడిందని, ఇకనైనా కొందరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. తిరుమల పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భక్తుల మనోభావాలతో చెలగాటమాడితే ప్రజలు ఎప్పటికీ క్షమించరని హెచ్చరించారు. హైకోర్టు తీర్పుతో నిజం ప్రజల ముందుకు వచ్చిందని, తిరుపతి లడ్డూ విశ్వసనీయతపై ఎలాంటి సందేహాలకు తావులేదని ఎస్వీ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షరీఫ్ భాష వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే లక్ష్యం..!

: విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

: మహిళల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టిన..పోలీసులు



కర్నూలు జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి : కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సచివాలయ మహిళా పోలీసులతో కలిసి సమావేశాలు నిర్వహించారు. ఆయా పోలీసుస్టేషన్ ల పరిధులలోని గ్రామాలను, పాఠశాలలను, కళాశాలలను సందర్శించారు. మహిళల భద్రత, రక్షణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులకు సైబర్ నేరాలు, శక్తి యాప్,సోషల్ మీడియా పై అవగాహన కల్పించారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే వారి భద్రత కోసం డయల్ 100, 112, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లుకు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని వివరించారు. ఎమైనా సమస్యలు ఉంటే మహిళలు, బాలికలు భయపడకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలన్నారు. పోలీస్ సేవల గురించి వివరించారు. వాటికి ఏ విధంగా స్పందించాలో తెలియజేశారు. నేర నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, అనుమానాస్పద ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు



# జాతీయ వార్తాపత్రిక దినోత్సవం..శుభాకాంక్షలు



# అంగరంగ వైభవంగా.. లంకా దహనం..!

**- పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు**





**హొళగుంద, జనవరి 29, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన హొళగుందలో శ్రీ సిద్దేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం లంకా దహనం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు రాజాపంపన్న గౌడ్, శివశంకర్‌గౌడ్, అమరగౌడ, రాజా సిద్ధార్థ గౌడ్, హరీష్‌గౌడ్, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

**- కమనీయ కళ్యాణోత్సవం :** ఆలయ పూజారులు సిద్దప్ప, సిద్దమ్మ ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణోత్సవాన్ని కమ నీయంగా నిర్వహించారు. సిద్ధమ్మను ఆలయంలో ఉంచి సిద్దప్ప మూర్తిని పల్లకిలో కొలువు ఉంచి ఆలయం చుట్టూ తెరుబజారులో ఊరేగించి కళ్యాణ మండపం వద్దకు చేర్చి ఉంచి మహా మంగళహారతి ఇచ్చారు. అనంతరం లంకాదహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వైకాపా ప్రధాన మహిళా కార్యదర్శి శశికళ కృష్ణమోహన్ దంపతులు, ధర్మకర్తలు బాణ సంచాకు నిప్పు పెట్టి ప్రారంభిం చారు. కళ్యాణం అనంతరం సిద్ధేశ్వరుడు విహార యాత్రకు బయలు దేరి తిరిగి విజయవంతంగా సిద్ధమ్మ వద్దకు చేరి నందుకు గానూ ప్రజలు బాణసంచా కాల్చి సంబ రాలు జరుపుకోవడమే ఈ లంకాదహన కార్యక్రమ మని రాజా పంపన్నగౌడ్ తెలిపారు. ఉత్సవాన్ని తిలకించడానికి ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా హాజరయ్యారు. రాత్రి స్థానిక తేరు వీధిలో కూడి బాళిదరేస్వర్గసుఖ అనే కన్నడ సామా జిక నాటకం ప్రదర్శించారు. లంకాదహన కార్య క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి, స్థానిక ఎస్ఐ దిలీప్ కుమార్ గురజాల, ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హాలహర్వి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ఎస్ఐలు గట్టి








బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ, గ్రామాభివృద్ధి అధికారి రాజశేఖర్‌గౌడ్, సర్పంచు తనయుడు చలువాది పంపాపతి, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య పనులను చేపట్టారు.

**- చూపరులను ఆకట్టుకున్న పాము ఆకారంలోని బాణసంచా :** శ్రీ సిద్ధేశ్వర రథోత్సవ ఉత్సవాల సందర్భంగా మహారథోత్సవం అనంతరం జరిగే లంకాదహణ కార్యక్రమానికి ఎంతో విశిష్టత ఉంది. ఎన్నో లక్షల రూపాయలు వెచ్చించి రంగురంగుల బాణసంచాలను కాల్చే ఈ లంకా దహన కార్యక్రమాన్ని వీక్షించేందుకు స్థానికంగా ఉన్న చుట్టుపక్కల గ్రామాల నుంచే కాక అశేషంగా భక్తులు తరలివచ్చి లంకాదహన కార్యక్రమాన్ని వీక్షించారు. అలాగే ఈ రంగురంగుల బాణసంచా లలో పాము ఆకారంలో ఉన్న బాణసంచా అందరినీ ఆకట్టుకుంది. రంగురంగుల బాణసంచాల కాల్పుల నడుమ నింగిలో ఉన్న ఆకాశం చుక్కలు భూమి దగ్గరికి చేర్చినట్లు అగుపించాయి. పిల్లలు, పెద్దలు ఈ బాణసంచాలను చూసి హర్షం వ్యక్తం చేశారు.

## అందరి అవసరాలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి**




**బేతంచెర్ల, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజల ఆర్థిక అవసరాలను గుర్తించి ఆదుకోవడంలో భాగమే సిఎం రిలీఫ్ ఫండ్ ముఖ్యఉద్దేశమని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు అన్నారు. మండలంలో సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.10,14,500 చెక్కులను గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో బాధితులకు పట్టణ కన్వీనర్ బుగ్గన ప్రసన్న లక్ష్మీ మండల కన్వీనర్ యల్ల నాగయ్యలతో కలిసి వారందచేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వారికి ఆర్థికసాయం చేయడం ముఖ్యమంత్రి సహాయనిధి, ప్రభుత్వ బాధ్యతగా అమలుచేయడం జరుగుతుందన్నారు. అనారోగ్యానికి గురైన కుటుంబ సభ్యులు వైద్య ఖర్చుల వల్ల ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. వారితో పాటు మండల నాయకులు భీమేశ్వర్‌రెడ్డి, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, ఎరకల చెరువు శివ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతరిక్షం అవకాశాలు అనే అంశంపై విశిష్ట ఉపన్యాసం



**కర్నూలు విద్య, జనవరి 29, ప్రభాతవార్త:** నగరంలోని కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతరిక్షం అవకాశాలు అనే అంశంపై విశిష్ట ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్య క్రమానికి చెన్నైలోని ఇన్స్టిట్యూట్ అఫ్ మేథమెటిక్స్ సైన్సెస్ నుండి డా.జ్యోతిర్మయి దేబ్‌నాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నక్షత్రాల నుండి మరణం వరకు డా.దేవనాథ్ తన ప్రసంగంలో అంతరిక్షంలోని నిగూఢ రహస్యాలను విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా నక్షత్రాల పరిణామం, ఒక నక్షత్ర పుట్టుక నుండి ఆది అంతమయ్యే వరకు వివిధ దశల్లో జరిగే మార్పులను విశ్లేషించారు. అణు గడియారాలు, న్యూట్రాన్ స్టార్స్ నుండి వెలువడే పల్స్ అధారంగా అణు గడియారాలు (అటామిక్ క్లాక్) ఎలా పనిచేస్తాయో వివరించి విద్యార్థులను అకట్టుకున్నారు. డిగ్రీస్థాయిలో భౌతికశాస్త్రాన్ని లోతుగా అధ్యయనం చేయడం ద్వారా అంతరిక్ష పరిశోధనా రంగంలో అద్భుతమైన ఉన్నత చదువులు, ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమాన్ని భౌతిక విభాగాధిపతి డా.ఎం శారద సమన్వయం చేయగా అధ్యాపకులు డా.ఎం పద్మావతి, డాక్టర్ సుధాకర్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో వినయం కీలకం



**కర్నూలు మున్సిపల్, జనవరి 29, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థకు వచ్చే ప్రజలతో వినయంగా వ్యవహారించడం ప్రతి ధరఖాస్తును సహనంతో పరిశీలించడం, అత్యంత కీలకమని నగరపాలక సంస్థ మేనేజర్ ఎన్ చిన్నరాముడు అన్నారు. గురువారం నగర పాలక కార్యాలయంలో జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీ విభాగాన్ని ఆయన అకస్మి కంగా తనిఖీ చేసి పలుదస్త్రాలను పరిశీలించారు. మేనేజర్ మాట్లాడుతూ ప్రజలతో మర్యాదపూర్వ కంగా వ్యవహారించ డంతో పాటు విధి వేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. నగరపాలక సంస్థకు మంచిపేరు తీసుకువచ్చేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొనా న్నరు.

## ద్వితీయ బహుమతి సాధించిన ఆదర్శపాఠశాల విద్యార్థులు




**రుద్రవరం, జనవరి 29, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో డిపార్టుమెంట్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో గురువారం జిల్లాస్థాయిలో నిర్వహించిన కేరిర్ బెస్ట్ అండ్ ఎక్స్‌పో కార ్యక్రమంలో జిలా ్లస్థాయిలో ద్వితీయ బహుమతి సాదించారని ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారి ఏపీసీ నిత్యానందరాజు, జీసీటివో సువర్చల చేతులమీదుగా బహుమతి అందుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. 9వ తరగతి విద్యార్థులు కృపవర్ధన్, చరణ్‌కుమార్, సలీమ్, భార్గవ్, సంతోష్, అభిషేక్ విద్యార్థులు తమ నవీన ఆలోచనలను సృజనాత్మకత నైపుణ్యాలు ప్రదర్శిస్తు జడ్జిల ప్రశంసలు అందుకొని ఈఘనవిజయం సాధించారన్నారు. జిల్లాలోని అనేక పాఠశాలల మధ్య జరిగిన ఈపోటీల్లో మన రుద్రవరం ఆదర్శపాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకున్నారన్నారు. అలాగే విద్యార్థులు విజయంలో ఉపాధ్యాయుల అంకితభావం అదేవిధంగా గౌరవ జేడి తేహరా సుల్తానా, ఏఎంఒలు, జిల్లా విద్యాశాఖాధికారులు మండల విద్యాశాఖాధికారులు, తల్లిదండ్రులు, పెద్దలు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానుల అందరి సహాయంతో విజయం సాధించడం జరిగిందన్నారు. ఇదే మా పాఠశాల విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం అన్నారు. ఈవిజయానికి విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన అగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతిప్రియ, ఐటి ట్రైనర్ హరి వారి కృషిని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈవిషయంపై వైస్ ప్రిన్సిపాల్ నజియా, మున్నిసాబేగం తదితర ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారన్నారు.

## కరివేన సత్ర కట్టడాలను అర్థాంతరంగా కూల్చిన వారిని సస్పెండ్ చేయాలి



**కర్నూలు విద్య, జనవరి 29, ప్రభాతవార్త:** ప్రతిరోజు శ్రీశైలంలో యాత్రికులకు అన్నదానం చేస్తు అన న్నపూర్ణ మాతగా వెలసిన సత్రం తూర్పువైపు 70 సంవత్సరాల క్రితత అన్నదాన భవనం, వేదపాఠశాల, శివాలయం, గోశాల నిర్వహిస్తున్నారు. భవనం శిధిలావస ్థలో ఉన్నందున వేదపాఠశాల, శివాలయం, అన్నదానం భవన నిర్మాణం తొలగించడం జరిగింది. కొత్త వేదపాఠశాల, శివాలయం, అన్నదానం భవన నిర్మాణానికి దేవస్థాన అనుమతి అభ్యర్థించి కోరడమైంది. బుధవారం కమిటీ సభ్యులు విజయవాడలో కమిషనర్ ఎండోమెంట్ విజయవాడ వారిని కలిసి రిప్రజేంటేషన్ ఇచ్చి వివరణ చెప్పగా సానుకూలంగా స్పందించారు. అంతలోనే అకస్మాత్తుగా గురువారం శ్రీశైలం దేవస్థానం అసిస ్టంట్ కమిషనర్ ప్రొక్కులైన్ తీసుకువచ్చి ఎటువంటి నోటీసు లేకుండా కనీసం కమిటీవారికి సమాచారం ఇవ్వకుండా సత్రం కాంపౌండ్ వాల్‌ను పడగొట్టారు. దీనిపై యావత్తు బ్రహ్మణజాతి ఇలా పని కట్టుకొని చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం వెటనే స్పందించి నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలన్నారు.

## గ్రూపు..2లో ఎక్సైజ్ ఎస్.ఐ.గా మనోహర్‌బాబు



**మిడుతూరు, జనవరి 29, ప్రభాతవార్త:** గ్రూపు 2లో అత్యంత ప్రతిభ కనపరిచి మంచి ర్యాంక్‌తో మిడుతూరు మండలం జలకనూరు గ్రామానికి చెందిన బోయ.మనోహర్‌బాబు ఎక్సైజ్‌శాఖ ఎస్సైగా నియమితులయ్యారు. నందికొట్కూరు ఆర్టీసీలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న బోయ చిన్న బాలన్న తనయుడు తన ప్రతిభను చాటి ఈ స్తాయికి చేరుకోవడం నేటి యువతకు ఆదర్శమని రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మహర్షి వాల్మీకి బోయ సంఘం ఆంధ్రప్రదేశ్ గుజ్జుల గౌరీశ్వరనాయుడు అన్నారు. మనోహర్‌బాబును పలువురు అభినంధించారు.

## మండల డీలర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**దేవనకొండ, జనవరి 29, ప్రభాతవార్త;** దేవనకొండ మండల రేషన్ డీలర్ల నూతన కమిటీని గురువారం స్థానిక తహసీల్దార్‌కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఇందులో గౌరవాధ్యక్షులుగా పి.బండ్లయ్య, అధ్యక్షులుగా ఎన్.రాజా బందెనవాజ్, ఉపాధ్యక్ష లుగా ఎం.అంజనయ్య, కార్యదర్శిగా ఎం.రామాంజ నేయులు, కోశాధికారిగా ఎస్.శ్రీనివాసులను ఎన్ను కున్నారు. నూతనకమిటీని తహసీల్దార్ అంగీకరించాలని వారుకోరారు. గత రేషన్‌డీలర్ల మండలాధ్యక్షుడి మరణం వల్ల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఆర్ఐ విజయ్‌భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, రేషన్ డీలర్ల సంఘం నాయకులు బండ్లయ్య, బందెనవాజ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## లడ్డు కల్తీ పై పసుపు కుంకుమ నీటితో శుద్ధి చేసిన టిడిపి నేతలు



**పెద్దకడబూరు, జనవరి 29, ప్రభాతవార్త ;** గత వైసీపీ ప్రభుత్వంలో హిందువుల పవిత్ర దేవస్థానం అయిన వెంకటేశ్వర స్వామి తిరుపతి లడ్డును కల్తీ చేశారని టిడిపి నాయకులు బాపులదొడ్డి గ్రామంలో ఓబులయ్య దేవాలయం దగ్గర మహిళలతో కలిసి పసుపు కుంకుమ నీటితో శుద్ధి చేశారు ఈ సందర్భంగా టిడిపి నేతలు రమకాంత్ రెడ్డి రామకృష్ణారెడ్డి బసలదొడ్డి ఈరన్నలు మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి లడ్డును కల్తీ చేసి 250 కోట్ల దోచుకున్నారని విమర్శించారు హిందువుల మనోభావాలతో గత వైసీపీ ప్రభుత్వము ఆడుకుందని అందుకనే వారికి 11 సీట్లకే పరిమితమయ్యారన్నారు నేడు తమ ప్రభుత్వం స్వచ్ఛమైన లడ్డును భక్తులకు అందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శారీరక దివ్యాంగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే



**పత్తికొండ, జనవరి 29, ప్రభాతవార్త:** శారీరక దివ్యాంగుల సంక్షేమ సంఘం డైరీ మరియు క్యాలెండర్ ను పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ సలహాదరులు పంచాయితీ సెక్రటరీ భాష, ప్రకాష్, హెల్త్ డిపార్టుమెంట్, ఎం.శ్రీనువాసులు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారు, వివిధ డిపార్ట్‌మెంట్ వారు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**- పట్టణ సిఐ యుగంధర్**



**ఆళ్లగడ్డ, జనవరి 29, ప్రభాతవార్త:** రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని యువత స్వచ్ఛదంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పట్టణ సిఐ యుగంధర్ తెలిపారు. గురువారం పడకండ్ల గ్రామంలో లక్ష్మీనరసింహాస్వామి పార్వేట తిరునాల సందర్భంగా తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈరక్తదాన శిబిరానికి ఆళ్లగడ్డ పట్టణ సిఐ యుగంధర్, డా.రామగోపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయి ప్రారంభించారు. దాదాపు 40 మంది యువకులు స్వచ్ఛదంగా రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని నంద్యాల బ్లడ్ నిర్వా వ్యాహకులకు అందజేశారు. మనోహర్ ఆచారి, చంద్రసేన, రమణ, చిరంజీవి, శ్రీకాంత్, నంద్యాల బ్లడ్ బ్యాంకు సిబ్బంది, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## డోన్ పట్టణ సి.ఐ. చర్యలు తీసుకోవాలి



**ఆస్పరి, జనవరి 29, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న సిపిఐ డోన్ మండల కార్యదర్శి నారాయణపై దాడి చేసిన సి.ఐ.పై చర్యలు తీసుకోవాలనని సిపిఐ జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు బి.విరుపాక్షి, ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేం ద్రయ్య డిమాండ్ చేశారు. గురువారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు జాతీయ గ్రామీణ ఉపాధజ హామీ పనులలో విచ్చలవిగడిగా అవినీతి జరుగుతున్నదని వాటిపై సమగ్ర విచారణ జరపలని పోరాటం చేస్తున్న నారాయణపై ఎలాంటి సంభంధం లేని సిఐ ఈయంత్‌బాష దాడి చేయడం దారుణమని వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు కృష్ణమూర్తి, రమేష్, హానుమంతు, రంగన్న, బడుసాహెబ్, సూరి, శేఖర్ పాల్గొన్నారు.

## 49 రోజులకు చేరుకున్న రిలే దీక్షలు



**ఆలూరు, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆదోని జిల్లాగా ప్రకటించేంత వరకు పోరాటం ఆగదని వైసిపి జిల్లా ఉపాధ్యాక్షులు ఎస్.కె.గిరి, కొట్టాల రాజు, కాంగ్రెస్ ఇంచార్జ్ పూల రామాంజనేయులు, లక్ష్మన్న, సిపిఐ నాయకులు రామాంజనేయులు తెలిపారు. గురువారం 49వ రోజు మెదేహాల్ గ్రామ యువకులు, రైతులు దీక్ష చేపట్టారు. జేఏసీ నాయకులు భూపేష్, కత్తి రామాంజనేయులు, ఎల్లప్ప, చంద్రకాంత్‌రెడ్డి, మాట్లాడుతు వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం 5 నియోజకవర్గాలను కలిపి ప్రజల అకాంక్ష మేరకు జిల్లా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు..

## తిరుపతి లడ్డునే కాదు.. తల్లిపాలను కూడా కల్తీ చేసే ధుర్మార్గుడు జగన్



**తుగ్గలి, జనవరి 29, ప్రభాతవార్త:** తిరుపతి లడ్డునే కాదుద తల్లి పాలను కూడా కల్తీ చేసే ధుర్మార్గుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు ధ్వజ మెత్తారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలో తిరుపతి లడ్డులో జరిగిన కల్తీ నెయ్యిపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు దేవుడిని మోసం చేసిన గణుడు జగన్ అని మండిపడ్డారు. గత వైసిపి ప్రభుత ్వ పాలనలో తిరుపతి లడ్డు తయారీకి 1.61 కోట్ల నెయ్యి కొనుగోలు చేయగా అందులో 68.17 లక్షల కిలోల పామాయిల్ కెమికల్‌తో కలిపిన ద్రవ్యాన్ని వాడారని సిట్ అధికారులు స్పష్టం చేయడం జరిగిందన్నారు. దానికి వైసిపి నాయకులు ఏమి సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. కల్తీ నెయ్యితోనే స్వామివారికి ప్రసాదాలు తయారు చేయడం జరిగిందని సిట్ అధికారులు స్పష్టం చేశారన్నారు. స్వామి వారికి అర్పించే పట్టు వస్త్రాలను కూడా పట్టు లేకుండా సమర్పించి కోట్ల రూపాయలు జేబుల్లో నింపుకున్నారని ఆయన విమర్శించారు. చిన్న కేసు కదా అని పరకామణిలో దొంగతనం చేసిన వారిని కూడా వెనుకేసుకొచ్చిన ఘనుడు జగన్ అని తెలిపారు. హిందూ సాంప్రదాయాలను కాలరాసిన ధుర్మార్గుడు అని అన్నారు. తెలుగు యువత అధ్యక్షుడు సత్యప్రకాష్, మైరముడు, మారెన్న, కొత్తూరు వన్నూరప్ప, బోలా మల్లికార్జున, ఎడవలి తిమ్మప్ప, గిరిగేట్ల రంగస్వామి, రాము, విశ్వనాథ్, చంద్రమోహన్, మదీష్, రవి,. భీమేష్ పాల్గొన్నారు.

## ఇండియన్ న్యూస్ పేపర్ డే అకట్టుకున్న గేయం



**నందికొట్కూరు, జనవరి 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియన్ న్యూస్ పేపర్ డే గురించి పాఠశాల అధ్యాపకురాలు డి..హాసీనాబి గేయ రూపం లో చిన్నారులకు వివరించారు. బుధవారం గౌరి లంకేష్ జయంతి నిర్వహించారు. అధ్యాపకురాలు ఓ నా వార్త వాహిని జీవన ప్రవాహిని మా సజీవనాడి. నీకై మా గుండెలో కట్టాము గుడి నిన్ను చదివి ఎదిగాము, దేశభక్తి సోదర బావాన్ని చాటాము, మాకోసం అక్షర బాటలు వేశావు పోటీ పరీక్షలకు సిద్ధం చేశావు, మా జీవితాల్లో గెలుపు జెండాను ఎగురవేశావు, పిల్లలకు పెద్దలకు ప్రియం నీవు, నిన్ను చూసి మరిచేము జగము, ఇచ్చావు విశ్వ సమాచారం ఓ వార్తా పత్రిక నీ అణువణువు స్ఫూర్తివంతం, ప్రేరణదదాయకం పర్యావరణహితం నాలోని ప్రతిభను వెతికి తీశావు అందనంత ఎత్తుకు ఎదిగేలా చేశావు, ప్రశ్నించే గొంతుకగా మార్చావు ఉద్యమ బాటలో నడిపావు నీ సుగంధమే నాకు గంధం అంటు ఆమె చిన్నారులతో కలిసి ఆలపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, కేశవయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వపు విద్యార్థుల చేయూత



**నందికొట్కూరు, జనవరి 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పూర్వపు విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు తమ వంతు సహాయంగా రూ.50 వేలు విలువ చేసే సామాగ్రిని అందజేశారు. గురువారం గ్రామ సర్పంచ్ రవియాదవ్, గ్రామస్తుల సమక్షంలో ప్రధానోపాధ్యా యులు నాగప్రసాద్ పెరుమాళ్ళ, రాజశేఖర్ కు అందజేశారు. పూర్వపు విద్యార్థులు మాట్లాడుతు భవిషత్‌లో కూడా తమ వంతు సహాయ సహాకారాలు అంధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు సిఐ హారూన్‌బాష. ఎస్సై చంద్రశేఖర్. లెక్చరర్ మధుశేఖర్. టీచర్ మల్లేశ్వరి, పీడి శేఖర్‌యాదవ్, శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ వెంకటరమణ, సీఈఓ రబ్బానీ, ఆలీబాష, ఉపాధ్యాయులు పెరుమాళ్ళ రాజశేఖర్, శ్రీనువాసులు. పద్మావతి, జయంతి పాల్గొన్నారు.

## ఎరువులు విక్షణారహితంగా వాడోద్దు



**మహానంది. జనవరి 29, ప్రభాతవార్త:** యూరియా ఎరువులు విక్షణారహితంగా వాడరాదని అవసరము మేరకు వాడాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి రైతులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని నందిపల్లె గ్రామంలో వరి పంట గ్యాప్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ వరి పంటలో మిత్ర పురుగులు, శత్రు పురుగులను గుర్తించి అవసరమైతే మాత్రమే రసాయనిక పురుగుమందులు పిచికారి చేయాలన్నారు. పంటను గమనించి విశ్లేషించి, చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాన్ హైడ్రోక్లోరైడ్ పురుగుమందును పిచికారి చేయడం ద్వారా లేదా క్లోరాంతరనిలిప్రోల్ గుళికలు చల్ల కోవడం ద్వారా నివారించుకోవచ్చున్నారు. రైతులు అధికంగా సెంద్రియ ఎరువులు, ప్రకృతి వ్యవసాయ సంబంధిత ఎరువులు వాడుట ద్వారా భూమిలో కర్బన శాతాన్ని పెంచుకోవాలని, తద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని రైతులకు తెలిపారు. వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో.. ప్రతిభచూపిన పల్లవి



**నంద్యాల, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పల్లవి మరోసారి ప్రతిభ కనబరిచారు. అంతర్జాతీయ పవర్ లిఫ్ట ్ంగ్ ఫెడరేషన్‌కు అనుబంధంగా ఉన్న పవర్ లిఫ్టింగ్ ఇండియా నిర్వహణలో జరిగిన 34వ జాతీయ క్లాసిక్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జూనియర్ విభాగంలో 43 కేజిల కేటగిరిలో పల్లవి ద్వితీయస్థానం సాధించి రజక పతకం అందుకుంది. నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో గురువారం జరిగిన అభినందన కార్యక్రమంలో నంద్యాల లయన్స్‌క్లబ్ తరుపున పల్లవిని ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలంపిక్ చైర్మన్ డా.రవికృష్ణ, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్థన్‌లు శాలువ జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈసందర ్భంగా డా.రవికృష్ణ మాట్లాడుతూ పల్లవి గతంలో కూడ రాష్ట్ర, జాతీయస్థాయిలో పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని ఇప్పుడు మరోసారి జాతీయస్థాయిలో బెంచ్ ప్రెస్ పవర్ లిఫ్ట ్ంగ్ పోటీల్లో విజయం సాధించడం నంద్యాలకు గర్వకారణం అన్నారు. నిరంతర సాధన ద్వారా భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. అందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మహేష్ పాల్గొన్నారు.

## అనారోగ్యం తో మృతి చెందిన శాలివాహన కుటుంబానికి ఆర్థిక సహాయం



**బనగానపల్లె, జనవరి 29, ప్రభాతవార్త :** మండలంలోనిపాతపాడు గ్రామానికి చెందిన రాము ఇటీవల అనారోగ్యం తో మృతిచెందాడు. అయితే వారి కుటుంబానికి సహాయం అందిం చాలనే ఉద్దేశ్యంతో ఆర్థిక సహాయం అందించిన బనగానపల్లె నియోజకవర్గ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం సభ్యులు సురేష్, బాబాయ్య, శివరాం మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న వనభోజనకార్యక్రమం, క్యాలెండర్ ఆవిష్కరణ, మొల్లమాంబ జయంతి శాలివాహన చక్రవర్తి జయంతి, ఇలా కార్యక్రమాలకు ఉచితంగానే వంటలు చేస్తున్న బెజ్జన్న తోపాటు పాతపాడు గ్రామానికి చెందిన శాలివాహన సంఘం కు చెందిన రాము అనే వ్యక్తి కూడా వంట పనులకు సహాయపడేవాడు ఈమధ్య కొన్ని నెలల క్రితం ఆరోగ్యం సరిగ్గా లేక లివర్ ఫెయిల్ కావడంతో తీవ్ర అనారోగ్య సమస్యలతో మృతి చెందడం జరిగింది, రాముకు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్న విషయాన్ని గుర్తించి ఈరోజు పాతపాడు గ్రామానికి వెళ్లి ఆ కుటుంబానికి రూ.5000/ రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం సంఘం వారికి ఎవరికి అయినా ఇబ్బంది జరిగిన అన్నివిధాలుగా ఆదుకోవడంలో ముందు ఉంటుందని వారన్నారు. సురేష్ బాబయ్య శివరాం నాగరాజు శంకర్ శివరామకృష్ణ హరి కొత్తపేట రామసుబ్బయ్య కిట్టు పాల్గొన్నారు

## నేడు బిజెపి నాయకులు రాక



**నందికొట్కూరు, జనవరి 29, ప్రభాతవార్త :** పార్టీ బలోపేతంలో భాగంగా ఈ నెల 30న బిజెపి రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి హాజరు అవుతున్నట్లుగా జిల్లా ఉపాధ్యాక్షులు మానపాటి శ్రీనివాస గౌడ తెలిపారు. స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగే ఈ సమావేశంలో పార్టీ కమిటీలు, స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలోపేతం గురించి చర్చించడం జరుగుతుందని కావున బిజెపి మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

## శివయ్యా.. నీభూములకు.. చట్టబద్ధత దొరికేనా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** పంచాయితీలో ఆర్ఓఆర్, ఎఫ్‌బిల ప్రకారం మొత్తం 825 సర్వేనంబరులు భూములకు సంబంధించి రైతులకు రికార్డు నమోదుచేయబడ్డాయి. కానీ 604 సర్వేనంబరులో ఫారెస్టుకు సంబంధించి 537.74 ఎకరాల భూమి ఉంది. అయితే ఫారెస్టుభూముల నుండి 1961 ఏప్రిల్ 12న స్వాతంత్ర్య సమరయోధులకు 832, 833 సర్వేనంబర్లను కేటయిస్తు 54.58 ఎకరాల భూమి ఇవ్వడం జరిగింది. వాటికి సంబంధించిది మాత్రం రెవిన్యూ అధికారులు రికార్డుల్లో నమోదుచేశారు. అక్కడ ఎలాంటి సమస్య లేదు. కానీ దేవస్థానానికి కేటాయించిన భూములకు ఎలాంటి సర్వేనంబర్లు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. అప్పటి నుండి ఆ భూముల కోసం గ్రామపెద్దలు, భక్తులు ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. 2020 అక్టోబరు 12న విష్ణునందీశ్వరదేవస్థానం భూములపై వార్త దినపత్రికలో ఒక ప్రత్యేక కథనంతో వెలుగులోకి తేవడం జరిగింది. ఆ సమయంలో కొంత రెవిన్యూ అధికారుల్లో చలనం వచ్చి అదనంగా కొన్నివివరాలు సేకరించడం జరిగింది. అలా మరలా రెండు మూడు సంవత ్సరాలు గడిచిపోయాయి. 2022 జూలై 5న కొంత అదనపు సమాచారంతో నంద్యాల జిల్లా కలెక్టర్, నంద్యాల అటవీశాఖాధికారికి, రెవిన్యూ డివిజనల్ అధికారికి, స్థానిక తహశీల్దార్‌కు మరోసారి గ్రామపెద్దలు వినతి అందజేశారు. దాంతో ఫారెస్టు, రెవిన్యూ అధికారుల సమన్వయంతో 15 రోజులు సర్వే నిర్వహించి కొంత హద్దులను గుర్తించారు. అప్పుడు భక్తులు తమ దేవుడికి భూములు వస్తున్నాయని ఎంతో ఆనందపడ్డారు. అయితే మరలా కూడ అధికార యంత్రాంగం భక్తులకు తీవ్ర నిరాసే మిగిల్చిచారు. దేవస్థానం అధికారులు కూడ తమ క్షేత్ర భూములపై పూర్తిగా నిర్లక్ష్యం వహించడంతోనే ఆ భూములపై అడిగేవారు లేక ఆ సమస్య ఇప్పటికి అలాగే ఉండిపోయింది. శుక్రవారం మరోసారి గ్రామపెద్దలు, భక్తులు అధికారులు ఫారెస్టు భూముల సర్వే కోసం వచ్చినప్పుడు ఫిర్యాదుచేశారు. దేవస్థానం భూములకు సంబంధించిన కీలక పత్రాలు అధికార యంత్రాంగం తెచ్చుకొని సమస్యలు పరిష్కరించాల్సి ఉండగా వినతిపత్రం ఇస్తున్న గ్రామపెద్దలు, భక్తులనే ఆ రిపోర్టు, ఈ రిపోర్టు తీసుకురండి అంటూ సమస్యను నీరుగారుస్తున్నారు. దేవుడి భూములకు చట్టబద్ధత కల్పించే అధికారులు లేరా అంటూ భక్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అప్పట్లో కొంతమందికి సర్వేనంబరు కేటాయించి రెవిన్యూ అధికారులు సహకారం అందించారు. కానీ దేవుని భూములకు చట్టబద్ధత కల్పించాలంటే ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారే అర్థం కాని పరిస్ ్థితి ఇప్పటికైనా నంద్యాల జిల్లా కలెక్టరు, జిల్లా ఫారెస్టు అధికారులు, జిల్లా దేవాదాయశాఖ అధికారులు దృష్టిసారించి దేవుడి భూములకు చట్టబద్ధత కల్పించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని భక్తులు కోరుతున్నారు.

# లడ్డులో కల్తీ అని తేలడంతో వైసిపి ఎదురుదాడి



**నందికొట్కూరు, జనవరి 29, ప్రభాతవార్త:** వైసిపి పాలనలో తిరుమల తిరుపతి లడ్డులో కల్తీ జరిగినట్లు బుజువు కావడంతో దానిని కప్పి పుచ్చుకునేందుకు వైసిపి ఎదురు దాడికి పాల్పడుతున్నదని టిడిపి నాయకులు విమర్శిం చారు. గత వైసిపి ప్రభుత్వ హాయాంలో తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాద లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వినియోగంతో జరిగిన ఘోర అవకతవకలకు నిరసనగా గురువారం స్తానిక శ్రీచౌడేశ్వరీదేవి ఆలయం నందు టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించి అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు గత వైసిపి ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణలకు అనుగుణంగా నేడు సుప్రీం కోర్టు సిట్ దార్యాప్తు ద్వారా నిజాన్ని బయటపెట్టడం జరిగిందని, పాలు పదార్థాలు లేకుండా కేవలం రసాయనికాల ద్వారా కల్తీ నెయ్యి చేయడం దారుణమని, ఇప్పటికైన వైసిపి తమ తప్పులను ఒప్పుకోవాలని, దేవుడిని కూడా వదలని వైయస్సార్సీపి పార్టీ అడ్రస్సు గల్లంతు అవుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాస్కర్‌రెడ్డి, జాకీర్‌హుస్సేన్, ధర్మారెడ్డి, టిడిపి నాయకులు దేశెట్టి శ్రీనువాసులు, రజినీ కుమార్‌రెడ్డి, షకీల్‌అహ్మద్, టిడిపి మహిళా పట్టణ అధ్యక్షులు మీనాక్షిదేవి, జిల్లా ఉపాధ్యాక్షురాలు ప్రసన్నాలక్ష్మి, డా.వనజ, జనసేన నాయకులు నల్లమల రవికుమార్, బిజెపి నాయకులు చల్లా దామోదర్‌రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ ఎస్.ముర్తుజావలి, శేఖర్ పాల్గొన్నారు.

## నేడు ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమం



**నంద్యాల, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నేడు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి తెలిపారు. ఈకార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిలా ్లస్థాయిలో పరిష్కరించగల సమస్యలకు అర్జీలు స్వీకరించి 15 రోజుల్లో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్రస్థాయి అంశాలను సంబంధిత అధికారులకు వివరిస్తామన్నారు. వార్షిక ఇంక్రిమెట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, కార్యాలయాల మౌలిక సదుపాయాలు, మహిళా ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలపై అర్జీలు స్వీకరిస్తారని వివరించారు. అలాగే క్రమశిక్షణారాహిత్య కేసులు పెండింగ్‌లో ఉండడంతో పదోన్నతులు, ఇంక్రిమెంట్లు, నిలిచిపోయిన ఆర్జీలను కూడ పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈఅవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమానికి జిల్లా అధికారులంతా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అదేశించారు.

## గ్రూప్-2 పోస్టుకు ఎంపికైన మాధవరం వీఆర్వో



**మంత్రాలయం, జనవరి 29, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మాధవరం గ్రామ వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న రంగస్వామి గ్రూప్-2 పోస్టు ఉద్యోగానికి ఎంపికయ్యాడు. గతంలో జరిగిన గ్రూప్-2 పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు సాధించి ఈ ఉద్యోగాన్ని సాధించాడు. అమరావతిలోని సెక్రటేరియట్‌లో జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. వీఆర్వోకు గ్రూప్-2 ఉద్యగం రావడంతో తహసీల్దార్ రమాదేవి, డిప్యూటీ తహసీల్దార్ రాఘవేంద్ర, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ గురురాజారావు, ఆర్ఎస్‌డీటీ సరస్వతి, మండల సర్వేయర్ అశోక్, ఆర్ఐ జనార్ధన్‌రావు, తోటి వీఆర్వోలు భీమన్నగౌడ్, భీమయ్య, అల్లాబకాష్, ఆనంద్, మల్లికార్జున, నాగేష్, ప్రభాకర్, శ్వేతలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానం చేరుకోవాలని ఆకాంక్షించారు.

## పూజల్లో పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షురాలు



**ఆదోనిటౌన్, జనవరి 29, ప్రభాతవార్త;** 2019-2024 వరకు ఉన్న గత వైసీపీ ప్రభుత్వ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు తయారీలో వాడింది ముమ్మాటికీ కల్తీ నెయ్యి అని సిట్ అధికారులు తేల్చినందున టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు గురువారం కర్నూలు నగర పార్టీ అధ్యక్షులు కొరకంచి రవికుమార్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజారుల సమక్షంలో దేవాలయం సంప్రోక్షణ చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు పార్లమెంట్ టీడీపీ పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆదికృష్ణమ్మ, పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగరాజుయాదవ్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్‌సింఘ్, రాష్ట్ర డైరెక్టర్లు సంజీవలక్ష్మి (బోయ కార్పొరేషన్), జిల్లా పార్టీ కమిటీ సభ్యులు సోమిశెట్టి శ్రీకాంత్ (ఉపాధ్యక్షులు), రాజశేఖర్‌రెడ్డి (కార్యాలయ కార్యదర్శి), కార్పొరేటర్లు సుంకన్న, కె.పరమేష్, పెనికలపాటి నాగేశ్వరరావు, రవి పాల్గొన్నారు.

## అక్షరాలు రాని పొదుపు మహిళలను గుర్తించి వారికి విద్యను నేర్పాలి



**కోవెలకుంట్ల, జనవరి 29,ప్రభాతవార్త :** అక్షరాలను రాని పొదుపు మహిళలను గుర్తించి వారికి విద్యను అందించాలని డిపియంఐబి రంగారావు చెప్పారు. గురువారము స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాయలంలో ఎపియం చంద్రశేఖరు అధ్యక్షతన సమావేషము నిర్వహించారు. ఇందులో పాల్గొన్న డిపియంఐబి మాట్లాడుతూ ప్రతి పొదుపు మహిళను అక్షరాశ్యురాలుగా తీర్చిదిద్దాలని చెప్పారు. అలాగే పాడిపరిశ్రమ లాంటి పథకాలు వారికి అందించి వారిని అర్ధికంగా బలోపేతము చేయాలన్నారు.

## విద్యార్థులకు ఆటోను ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు



**కౌతాళం, జనవరి 29, ప్రభాతవార్త;** మెగా డీఎస్సీ ఎస్జీటీ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో లింగాలదిన్నె, అగసలదిన్నె గ్రామాల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులు జిల్లా పరిషత్ కన్నడ ఉన్నత పాఠశాల బాపురంకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేదు. దీంతో విద్యార్థులు నడుచుకుంటూ వెళ్తున్నారని గ్రహించిన ఉపాధ్యాయులు విద్యార్థుల సౌకర్యార్థం గురువారం ప్రైవేట్ ఆటోను ఏర్పాటు చేయించారు. ఎంఈఓ-2 శోభారాణి ఉపాధ్యాయులు పరమేష్, గురురాజ్, బసవరాజు, సీఆర్ఎంటీ రామన్నలను అభినందించారు. విద్యార్థుల సంక్షేమానికి, విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి మరువలేనివని కొనియాడారు.

## ముస్లీం స్మశావ వాటికలో ముళ్ల పొదలను తొలగించాలి



**గోనెగండ్ల, జనవరి 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని ముస్లీం స్మశాన వాటికలోని ముళ్ల పొదలను తొలగించాలని కోరుతూ గోనెగండ్ల ముస్లీం నాయకులు కాశీంవలి గురువారం ఎంపీడీవో మణిమంజరికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లా డుతూ సర్వే నెంబరు 198/ఏ లో ముస్లీంలకు స్మశాన వాటిక ఉంది. అయితే అందులో ముళ్ల పొదలు నిండిపోయాయని తెలిపారు. ఫిబ్రవరి నెల 3వ తేదిన పెద్దరాత్రి ఉంది కావున రాత్రి 12గంటలకు గ్రామంలోని ముస్లీంలు స్మశాన వాటికకు వెళ్లి ప్రార్థనలు చేస్తారు. ముళ్ల పొదలు ఉండటంతో ఇబ్బందిగా ఉంది. కావున అధికారులు స్పందించి ముళ్ల పొదలను తొలగించాలని కోరారు. గ్రామ ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

## సిపిఐ సినియర్ నాయకులు మునిస్వామి మృతి



**కోడుమూరు, జనవరి 29, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో సిపిఐ సినియర్ నాయకులు, మాజీ ఎంపిటీసీ సభ్యులు మునిస్వామి (61) అనారోగ్యంతో గత రాత్రి మృతి చెందాడు. ఆయనకు నల్గురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఎంతో కాలం నుంచి సిపిఐ పార్టీలో పని చేస్తూ పలు కీలకమైన పదవులతో పాటు రాజకీయ పదవిని కూడా అలంకరించాడు. ప్రస్తుతం ఆయన పత్తికొండ ఆర్టీసి డిపోలో డ్రైవర్‌గా కొనసాగుతున్నాడు. గత పది రోజుల నుంచి కిడ్నీ వ్యాధితో కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత రాత్రి మృతి చెందాడు. గురువారం ఉదయం ఈ విషయం తెలుసుకున్న ఆర్టీసికి చెందిన పలువురు అధికారులు, కార్మికులు, స్థానిక వామపక్ష పార్టీలకు చెందిన కమ్యూనిష్టు నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కోడుమూరు మాజీ వైసీపీ శాసన సభ్యులు డాక్టర్ సుధాకర్, స్థానిక వైసీపీ నాయకులు, జనసేనతో పాటు బంధువర్గాలంతా మృతిని స్వగృహం చేరుకొని మునిస్వామి భౌతికాయంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శోకతప్తహృదయాలతో అంతిమ కార్యక్రమాలను నిర్వహించారు.

## చట్టాలపై అవగాహన కల్పించండి



**హాలహర్వి, జనవరి 29, ప్రభాతవార్త;** గ్రామాల్లోని ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని ఎస్ఐ ఈశ్వరరావు మహిళా సంరక్షణ కార్యదర్శులను ఆదేశిం చారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులకు సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ మహిళా సంరక్షణ కార్యదర్శులు గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని సూచించారు. ముఖ్యంగా ఐవీఆర్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఎవరైనా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే తమకు సమాచారం అందించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి డీడబ్ల్యూసీఆర్ ఏ గ్రూపులు సమావేశాలు నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అంతేగాకుండా అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, పౌష్టికాహారం తదితర సమస్యలపై రోజు వారి సమాచారం అందించాలని ఆదేశించారు. పోలీసులు అయ్యస్వామి, అశోక్, ఆయా గ్రామాల మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ధర్మకర్తల మండలి సమీక్ష సమావేశం





**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 29, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో నూతన ధర్మకర్తల మండలి సమీక్ష సమావేశం గురువారంనాడు పరిపాలన భవన సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీశైలదేవ స్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పొతుగుంట రమేష్ నాయుడు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావుల అధ్యక్షతన సమావేశం జరిగింది. కాగా సమీక్ష సమావేశంలో ఆలయ ఆదికారులతో కూడా సమీక్షించి పలు అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. మొత్తం 42 అంశాలు చర్చించబడ్డాయి. వీటిలో 39 అంశాలు ఆమోదించబడగా 2 అంశాలను వాయిదా వేయడం జరిగింది. 1 అంశాన్ని తిరస్కరించడం జరిగింది. సమావేశంలో తీసుకోబడిన ముఖ్యమైన నిర్ణయాల గురించి ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పొతుగుంట రమేష్‌నాయుడు వివరించారు. దేవస్థానం అధికారులు, ప్రత్యేక ఆహ్వానితులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలవల్ల ఏకాగ్రత శక్తిసామార్థ్యాలు పెంపొందుతాయి



**పగిడ్యాల, జనవరి 29, ప్రభాతవార్త :** క్రీడలవల్ల ఏకాగ్రత శక్తిసామార్థ్యాలు పెంపొందుతాయనీ ఎంఈఓ -2, వై.మురళీమోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీపాఠశాలలో పిడీగా పనిచేసి బదిలీపై వెళ్లి జెడ్పీహెచ్ఎస్ పర్లలో పిడీగా పనిచేస్తూ ఉమ్మడి కర్నూలు జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శిగా ఎంపికైన టి. కృష్ణను హెచ్ఎం కె.మధుసూధనరావు అధ్వర్యంలో టీచర్లు, క్రీడాకారులు, విద్యార్థులు గురువారం దుశ్శాలువాలుకప్పి పూలమాలలువేసి ఘనంగా సన్మానం చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ క్రీడలవల్ల అన్నీ అవయయాలు పనిచేయడంతో పాటు ఏకాగ్రత, శక్తిసామార్థ్యాలు పెరుగుతాయన్నారు. హెచ్ఎం కె.మధుసూధనరావు మాట్లాడుతూ క్రీడాపోటీలలో పాల్గొనడంవల్ల ఆరోగ్యతోపాటు కెరియర్‌కు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శిగా ఎంపికైన కృష్ణ క్రీడాకారులకు శిక్షణాతరగతులు నిర్వహించడంతోపాటు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎంతో అవకాశంవుంటుందనీ తెలిపారు. పిడీ కృష్ణ మాట్లాడుతూ జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడాపోటీలలో పాల్గొని పతకాలు, సర్టిఫికెట్లు పొందిన కారణంగా తాను పిడీగా ఉద్యోగం సంపాధిచానన్నారు. క్రీడాకారులకు 3శాతం ఉద్యోగాలలో రిజర్వేజన్ వుందనీ, క్రీడాకారులు ఎంతో మంది ఉద్యోగాలు పొందారన్నారు. శ్రీశైలంనీటిముంపు నిరుద్యోగల సంఘం మాజీ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉష్ క్రీడను పగిడ్యాల జెడ్పీపాఠశాలలో ప్రారంభించి జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఘనత పిడీ కృష్ణకు దుక్కుతుందన్నారు. ఇటీవల ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఎంపికైన కృష్ణ క్రీడాకారులను ప్రోత్సహించేఅవకాశంవుందనీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్‌జిఎఫ్ కార్యదర్శి పిడీ కృష్ణమాట్లాడుతూ పగిడ్యాల జెడ్పీపాఠశాలలో క్రీడాకారులకు ప్రత్యేకంగా శిక్షణాతరగతులు నిర్వహించివారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషిచేస్తానన్నారు. హెచ్ఎం కె.మధుసూధనరావు, టీచర్లు, ఎంతో అభిమానంతో సన్మానం చేసినందులకు కృష్ణకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్లు పెరుమాల మోహన్‌దాసు, పిడీ సుధాకర్, రమణరావు, పిడీ చంద్రమోహన్, క్రీడాశ్రీ పీతాంబరెడ్డి, మధునాయుడు, స్టాప్ క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్‌జైలును తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



**ఆదోనిలీగల్, జనవరి 29, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ప్రత్యేక కారాగారం (సబ్‌జైలు)ను గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి సందర్శిం చారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సంద ర్శించి, సబ్‌జైలులోని ఖైదీల వివరాలను సంబంధిత జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారికి అందించే భోజన సదుపాయాలను స్వయంగా పరిశీలించి జైలు పర్యవేక్షణ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఉచిత న్యాయసేవల గురించి వివరించారు. ఖైదీలతో మాట్లాడడానికి వచ్చే వారికి మాట్లాడే సదుపాయాన్ని పరిశీలించారు. ఖైదీల హాజరు పట్టికను పరిశీలించి, ఖైదీలకు ఏదైనా సమస్య వస్తే సంబంధిత ఆదోని మండల న్యాయసేవాధికార సంస్థ వారిని సంప్రదించాలన్నారు. వట గదులు, జైలు గదులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. డా.విష్ణు, జైలు విజిటింగ్ న్యాయవాది ఆనంద్, జైలు అధికారులు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుని మృతి కి కాటసాని నివాళి



**బనగానపల్లె, జనవరి 29, ప్రభాతవార్త :** బనగానపల్లె మండలం గోవిందిన్నె గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి (వయసు 65 సంవత్సరాలు) బుధవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి విషయాన్ని తెలుసుకుని గురువారం వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కాటసాని తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీకి అన్ని విధాలుగా ముందు ఉండేవారని శంకర్ రెడ్డి మన మధ్య లేకపోవడం పార్టీకి తీరని లోటు అని తెలిపారు ఆయన వెంట జిల్లా వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి, సురా కిషోర్ కుమార్, రమేష్, బండికారి వెంకటయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

## ఫోక్సో కేసుకు కర్నూలు ఎంపీకి ఎలాంటి సంబంధం లేదు



**గడివేముల, జనవరి 29, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లా గూడూరు మండలం పొన్నకల్ గ్రామ వాల్మీకి యువకులపై పెట్టిన ఫోక్సో కేసు విషయంలో కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజుకు ఎలాంటి సంబంధం లేదని గడివేముల మండల కురువ సంఘం నాయకులు అన్నారు. గురువారం వారు బిలకలగూడూరు గ్రామంలో కురువ సంఘం కార్యాలయం వద్ద తీవ్రంగా ఖండిస్తూ ఆవేదనను వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ గూడూరు మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన మైనర్ బాలికకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై పోలీసులు చట్ట ప్రకారం ఫోక్సో కేసు నమోదు చేశారన్నారు. కానీ ఈ విషయంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుకు ఎలాంటి ప్రమేయంలేదని, కేసును పక్కదారి పట్టించడానికి వాల్మీకులు ఇలాంటి ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. పొన్నకల్లు గ్రామంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన విషయంలో ఎంపీ బస్తిపాటి నాగరాజుకు ఎలాంటి సంబంధం లేకపోయినా కొంతమంది వాల్మీకులు ఎంపీపై అబాండాలు వేసి కేసును పక్కదారి పట్టించేందుకు చేసే కుటీల ప్రయత్నమని వారన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.పాపారాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి రామకృష్ణ, బిలకలగూడూరు గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ యుగంధర్ ప్రసాద్, గడివేముల మండల కురువ సంఘం అధ్యక్షుడు, బిలకలగూడూరు ఎంపీటీసీ రామస్వామి, వైస్ ప్రెసిడెంట్ కత్తి శ్రీనివాసులు, కురువ సంఘం నాయకులు ఎంవీ వెంకట శ్రీనివాసులు, కె.వెంకట శ్రీనివాసులు, కె.వెంకటరాముడు, పోతురాజు, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సంకల్పయాత్రలో నిర్మాత బండ్ల గణేష్‌తో జనసేన సమన్వయకర్త



**నంద్యాల, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** సంకల్పయాత్రలో భాగంగా బండ్ల గణేష్ షాద్‌నగర్‌లోని ఈనెల 18న తన ఇంటి నుంచి తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనార్థం వెళ్తున్న విషయం తెలిసిందే. సంకల్పయాత్రలో భాగంగా గురువారం నంద్యాలకు చేరుకున్న సందర ్భంగా నంద్యాల జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ బండ్ల గేణేష్‌ను కలిసి సంకల్పయాత్రకు సంఘీభావం తెలిపారు. అనంతరం పుష్పగుచ్చం ఇచ్చి శాలువ వేసి సన్మానించారు. బండ్ల గణేష్‌కు సంఘీభావం తెలుపుతూ పాదయాత్రలో భాగంగా రాష్ట్ర అభివృద్ధి గురించి చర్చించారు. జనసేన నాయకులు సింహాసనం నగేష్, శ్రావణ్‌కుమార్, ప్రసాద్, సంపత్, షబ్బీర్ పాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవిసమేత శ్రీ గుంటిరంగస్వామి కళ్యాణోత్సవం

– పూజా కార్యక్రమాలకు హాజరైన పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు, నాయకులు..



**వెల్దుర్తి, జనవరి 29, ప్రభాతవార్త :** మండలంలోని గుంటుపల్లి గ్రామంలో ఈనెల 28 నుంచి ప్రారంభ మైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గుంటిరంగస్వామి తిరుణాల మహోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కళ్యాణం గ్రామపెద్దలు, ప్రజల ఆధ్వర్యం లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు హాజరయ్యారు. ఎమ్మెల్యే శ్యాంబాబు గుంటుపల్లి గ్రామానికి చేరుకోగానే గ్రామ తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు మేళతాళాలతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట జిల్లా, మండల తెదేపా నాయకులు వచ్చారు. ఎమ్మెల్యే వారితో కలిసి గుంటిరంగస్వామి ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈదుల వెంకటరాముడు ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు, తెదేపా నాయకులకు శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఎమ్మెల్యేను గ్రామంలోని తెదేపా నాయకులు ఆహ్వానించగా ఆయన వారి ఆహ్వానం మేరకు వారి ఇళ్లకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం గుండుపందెం పోటీలు నిర్వహించి విజేతలకు గుంటిరంగస్వామి దేవస్థానం వారిచే బహుమతులు అందించారు. రాత్రి పంచమాంకములు నాటక ప్రదర్శన జరిపించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి, క్రిష్ణగిరి ఎస్సైలు నరేష్, క్రిష్ణమూర్తి, పోలీస్‌సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు. జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు, తెదేపా మండల అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ ్వర్‌గౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, పుల్లగుమ్మి వెంకటేశ్వరరెడ్డి, గ్రామ తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు, సూదేపల్లి జయరాముడు, రామక్రిష్ణఆచారి, బోగోలు సర్పంచ్ అమర్ నాథ్‌గౌడ్, సూదేపల్లి రామాంజనేయులు, శశి, సుధాకర్‌గౌడ్, కలుగోట్ల రామక్రిష్ణ, గ్రామ నాయకులు వేణుచౌదరి, రాజశేఖర్, ఈదుల ఉపేంద్ర పాల్గొన్నారు.

## బార్ ఏర్పాటుకు రీ నోటిఫికేషన్ విడుదల

– ఫిబ్రవరి 4తేది వరకు ధరఖాస్తులకు ఆహ్వానం



**కోడుమూరు, జనవరి 29, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పలు చోట్ల ఖాళీగా ఉన్న బార్లకు తిరిగి ధరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం రీ టెండర్లను ఆహ్వానిస్తోంది. ఇందులో భాగంగా బార్లకు రెండవ విడతగా జారీ చేసిన రీ నోటిఫికేషన్‌లో కోడుమూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గూడూరు నగర పంచాయతీ పరిధిలో బార్ ఏర్పాటుకు చేసుకునేందుకు రీ టెండర్ దాఖలకు ఆదేశాలను జారీ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా ప్రొహిబిషన్, మరియు ఎక్సైజ్ అధికారి ఎం.సుధీర్‌బాబు రీ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ ఆదేశాల ప్రకారం ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 4వ తేది సాయంత్రం వరకు బార్‌లో మద్యం అమ్మకాలకు ధరఖాస్తు చేసుకోవచ్చని కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ ముదుములగుర్తి మంజుల తెలిపారు. బార్లకు ఆసక్తిగల వారు 5 లక్షల రూపాయల తిరిగి చెల్లించబడని రుసుంతో ఆన్‌లైన్ లేదా హైబ్రీడ్ పద్ధతిలో ధరఖాస్తులను సమర్పించవలిసి ఉంటుందన్నారు. కాగా గూడూరు నగర పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసుకునే బార్‌కు కనీసం నాలుగు ధరఖాస్తులు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. నాలుగు ధరఖాస్తులు పైగా వచ్చిన వాటికి ఈ నెల 5వ తేదిన జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతిలో లైసన్స్ దారులను ఎంపిక చేస్తామన్నారు. గతంలో బార్లకు ఇచ్చే మద్యంపై అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్‌ను పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. ట్రేడ్ మార్జిన్‌ని 15 శాతం ఇవ్వడం జరుగుతోందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసుకునే బార్లకు మూడు సంవత్సరాల పాటు కాలపరిమితి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ఆసక్తి ఉన్న వారు గూడూరులో ఏర్పాటు చేసుకునే బార్‌కు ధరఖాస్తు సూచించారు.

## ఫిబ్రవరి 8న కొలిమిగుండ్లలో పూర్వ విద్యార్థుల కలయిక

**కొలిమిగుండ్ల, జనవరి 29, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో 1958 నుంచి ఇప్పటి వరకు పాఠశాలలో చదివిన విద్యార్థులు ఫిబ్రవరి 8న జరగబోయే పూర్వవిద్యార్థుల కలయిక విజయవంతం చేయాలని రిటైర్డు మైన్స్ ఈడీ రాజగోపాల్ తెలిపారు. పాఠశాలలో చదివిన ప్రతిఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేయాలని పూర్వవిద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. అన్నదాన కార్యక్రమం సొంత నిధులతోనిర్వహిస్తున ్నట్లు రిటైర్డు ఈడి రాజగోపాల్ తెలిపారు.

## పార్వేట ఉత్సవమూర్తులకు పడకండ్లలో ప్రత్యేక పూజలు



**ఆళ్లగడ్డ, జనవరి 29, ప్రభాతవార్త:** అహోబిలం శ్రీలక్ష్మీ నరసింహస్వామి పార్వేట ఉత్సవంలో భాగంగా గురువారం ఆళ్లగడ్డ మున్సిపాలిటి పరిధిలోని పడకండ్లలో ఉత్సవమూర్తులు శ్రీలక్ష్మీనరసింహస్వామి ప్రహ్లాదవరదస్వాముల వారు ప్రత్యేక పూజలు అందు కున్న ఉదయం నుండి గ్రామ నాయకుల అధ్వర్యంలో అయా తెలుపులపై స్వామివారు ఆశీనులు కాగ భక్తులు పూలమాలలు, టెంకాయలు సమర్పించి దర్శించు కున్నారు. ఉత్సవ పల్లకీలోని అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు, స్వామవారి ఆశీస్సులు అందించారు. ఈఉత్సవంలో టీడీపీ నాయకులు బద్రి సుధాకర్‌రెడ్డి, పాంపల్లె మద్దిలేటి, బాల పుల్లారెడ్డి, మాజీ కౌన్సిల్ సూలం నరసింహుడు, కోట రామయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు నాగరాజు, శిరివెళ్ల డిప్యూటి ఎంపీడీవో అశ్వనీకుమార్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి



**బనగానపల్లె, జనవరి 29, ప్రభాత వార్త :** ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాయలసీమ జోనల్ ఇంచార్జీ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలకు సూచించారు. గురువారం బనగానపల్లె పట్టణం లోని జీఎంఆర్ పంక్షన్ హాల్ నందు బిజెపి బనగానపల్లె అసెంబ్లీ కార్యవర్గ సమావేశం బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాయలసీమ జోనల్ ఇన్చార్జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అలాగే దేశ అభివృద్ధి భద్రత కోసం కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఇలా అనేక విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని ఇక్కడి ప్రజా సమస్యల పై స్పందిస్తూ వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి సన్నద్ధం కావాలని పేర్కొన్నారు. బనగానపల్లె నియోజక వర్గంలో బిజెపి బలపడడానికి చాలా అవకాశాలు ఉన్నాయని తప్పనిసరిగా బిజెపి నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటన చేసి ప్రజలతో మమేకమై ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ బనగానపల్లె నియోజక వర్గంలో బిజెపి బలపడడానికి ప్రతి ఒక్క బిజెపి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అలాగే రాబోయే స్తానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని కచ్చితంగా మెజార్టీ స్థానాల్లో బిజెపి గెలుపు కోసం జిల్లా పార్టీ కృషి చేస్తుందని అధ్యక్షులు మధు అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లు శివ క్రిష్ణ యాదవ్ ఒంటెద్దు బండి కిరణ్ జిల్లా ఉపాధ్యక్షులు చాందినీ . నిమ్మకాయల సుధాకర్ మండల అధ్యక్షులు యాదగిరి. హరి కృష్ణ గౌడ్. రవి కుమార్. లోకేశ్వర రెడ్డి. చిన్నయ్య యాదవ్. రామ సుబ్బయ్య సీనియర్ నాయకులు లింగన్న బి శరత్ చంద్ర కుమార్ బిజెపి ఎస్సీ జిల్లా అధ్యక్షుడు టీ ప్రసాద్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు బిజ్జాం సుబ్బారెడ్డి. ఓబీసీ జిల్లా అధ్యక్షుడు శ్రీదర్ యువ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల వెంకటేశ్వర్లు కాంబయ్య యాదవ్ మనోహర్ ఆనేక మంది బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యతోనే చక్కటి భవిష్యత్



**హాలహర్వి, జనవరి 29, ప్రభాతవార్త;** బాలికలు ఉన్నత చదువులు చదవడం ద్వారా చక్కటి భవిష్యత్ ఉంటుందని ఎంపీడీఓ వరలక్ష్మీ అన్నారు. గురువారం మండలకేంద్రమైన హాలహర్వి కస్తూర్బా బాలికల పాఠశాలను ఆమె పరిశీలించారు. పాఠశాలలో డైలీ మెనూను పరిశీలించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు, వసతులు తదితర అంశాలపై విద్యార్థినీలతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో వందశాతం ఉత్తీర్ణ సాధించేలా లక్ష్యం పెట్టుకోవాలని సూచించారు. పాఠశాలలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థినీలకు ప్రాక్టికల్ పరీక్షల్లో విద్యార్థినీలు ఎన్ని మార్కులు వచ్చాయన్న విషయాలను ఉపాధ్యాయులతో, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి మార్కులు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. బేవినహాల్ గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థినీ స్వాతి అనే విద్యార్థి గత మూడు నెలలుగా బడికి రావడం మానేసిందని, విషయం తెలుసుకున్న ఎంపీడీఓ వరలక్ష్మి ఆ విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి బడిలో చేర్పించారు. చదువుపట్ల ఆవిద్యార్థికి అవగాహన కల్పించారు. బాగాచదివి పదోతరగతిలో మంచిఉత్తీర్ణత సాధించాలని విద్యార్థికి సూచించారు. ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎస్ఓ పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాకు భారీగా తరలొచ్చిన నిరుద్యోగ యువతి యువకులు

**కోడుమూరు, జనవరి 29, ప్రభాతవార్త :** స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలల్లో గురువారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు ఆయా గ్రామాల నుంచి భారీగా నిరుద్యోగ యువతి, యువకులు తరలొచ్చారు. ముందుగా నిర్వహించిన సమావేశంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆనంద్‌రాజు మాట్లాడారు. ఉపాధి అవకాశాలను కల్పించడమే నైపుణ్యాభివృద్ధి సంస్థ ధ్యేయమన్నారు. అనంతరం నిర్వహించిన ఇంటర్వ్యూలకు ఆయా గ్రామాల నుంచి 126 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలకు పది కంపెనీల ప్రతినిధులు హాజరై నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆ తరువాత స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులు 34 మందికి వివిధ కంపెనీలకు చెందిన వాటికి ఉద్యోగ అవకాశాలను కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్స్ గోట్ల శేఖర్, విజయకుమార్, జిల్లా స్కిల్ కో ఆర్డినేటర్ వై.వీరేష్, ప్లేస్‌మెంట్ అధికారి సాయితేజ పాల్గొన్నారు.

# టూరిజం అభివృద్ధికి.. చర్యలు



: ప్రముఖ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి నివేదికలు

**కర్నూలు, జనవరి 29, ప్రభాతవార్త :**

జిల్లాలో టూరిజం అభివృద్ధికి అన్ని విధాల కృషి చేయాలని జిల్లా టూరిజం డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశాన్ని చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంత్రాలయం, ఉరుకుంద, పెద్ద తుంబళం, కోటేకల్, ఆదోని, కర్నూలు, కాల్వబుగ్గ, ఓర్వకల్లు రాక్ గార్డెన్స్, బ్రహ్మగుండం, కేతవరం వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రజలు జిల్లాలోని ఇతర పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగిస్తూ, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఓర్వకల్లు రాక్ గార్డెన్స్‌లో ఉత్సవాల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా టూరిజం అధికారి లక్ష్మీనారాయణ, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్‌లకు సూచించారు. గాజులదిన్నె, సుంకేసుల ప్రాజెక్టులు, ఆదోని రాంజల్ వాటర్ ట్యాంక్ వద్ద బోటింగ్, రెస్టారెంట్లు, మౌలిక వసతుల ఏర్పాటుకు కూడా ప్రత్యేక ప్రాజెక్టు నివేదికలు రూపొందించాలని పేర్కొన్నారు. మంత్రాలయం వరకు వచ్చే భక్తులను జిల్లాలోని ఇతర పర్యాటక ప్రాంతాలు, జాతరలు, పండుగల సందర్భంగా జరిగే ఉత్సవాల వైపు ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా టూరిజం అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రూ.14 కోట్లతో జిల్లాలో టూరిజం అభివృద్ధికి సంబంధించి ఐదు ప్రాజెక్టు నివేదికలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్వి, ఇన్‌చార్జి డ్వామా పీడి మాధవిలత, కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ, సిపిఓ భారతి, ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బాలచంద్రారెడ్డి ఫోన్ ద్వారా పాల్గొన్నారు.

# సద్గురు ఆరూఢజ్యోతి శాంతాశ్రమంలో దశమ వార్షిక జ్ఞాన దాసోహాలు..

**కోసిగి, జనవరి 29, ప్రభాతవార్త**

కోసిగిలోని ఉరుకుంద రోడ్డులో వెలసిన సద్గురు ఆరూఢజ్యోతి శాంతాశ్రమంలో దశమవ వార్షికోత్సవం సందర్భంగా జ్ఞాన దాసోహాలు, జాతర, మహాత్ముల ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహిస్తున్నట్లు శాంతాశ్రమం సద్భక్తులు ముకుంద కృష్ణమూర్తి, జేరుబండ నరసింహులు, వెంకటరెడ్డి, తిరుమల, తిమ్మయ్యలు గురువారం తెలిపారు..ఈ నెల 30వ తేది శుక్రవారం నుండి 1వ తేది ఆదివారం వరకు మదభినవ శివపుత్ర మహాస్వాముల సంకల్పానుసారంగా పరమ పూజ్య శ్రీ మహాస్వాములు ఆధ్వర్యంలో ఆరూఢజ్యోతి శాంతాశ్రమం అలాగే శ్రీ సిద్ధారూఢ మఠంలో సకల పూజలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఉంటాయన్నారు.. ఇందులో భాగంగా 30వ తేది గురువారం ఉదయం ఆధ్యాత్మికంపై ప్రవచనాలు కార్యక్రమాలు ఉంటాయన్నారు..అలాగే 31వ తేదిన మహాత్ములచే ప్రత్యేక ప్రసంగం, మహా మంగళ హారతి ఉంటుందన్నారు..చివరి రోజు ఫిబ్రవరి 1వ తేది మాఘ పౌర్ణమి సందర్భంగా



ఉదయం ఆధ్యాత్మిక ప్రసంగాలు, మధ్యాహ్నం సద్గురు శ్రీ సిద్ధారూఢ మహాస్వాముల విగ్రహ పల్లకి ఉత్సవం, సాయంత్రం మహా రథోత్సవం, మహా మంగళహారతి ఉంటుందన్నారు.. ఈ మహా సంకల్ప కార్యక్రమంలో కర్ణాటకలోని బీజాపురం శ్రీ షణ్ముఖారూఢ మఠం, హుబ్బళి పీఠాధిపతి శ్రీ అభినవ సిద్ధారూఢ స్వామి, ఉరవకొండ సుక్షేత్ర శ్రీ గవిమఠ సంస్థానాధిపతి శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి, అలాగే ఉమామహేశ్వర ఆశ్రమ పీఠాధిపతి, గురదేవాశ్రమం గూళ్యపాళ్యం సద్గురు శ్రీ ప్రణవానందగిరి స్వాములు, కొక్కరచేడు శంకరానంద ఆశ్రమం మాతాజీ శ్రీ గురుచరణానందగిరి పాల్గొని ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, ప్రవచనాలు వల్లిస్తారని వివరించారు.. కావున భక్తులు, గ్రామ ప్రజలు ఈ పవిత్ర కార్యక్రమ పూజలలో పాల్గొని గురువుల, ఆశీర్వాదంతో పాటు కృపకు పాత్రులు కావలెనని కోరారు..



## ఆదోనిలో అత్యాధునిక ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం

**ఆదోని క్రైమ్ జనవరి 29, ప్రభాతవార్త :**



పట్టణంలోని ప్రధాన కూడళ్లలో వాహనాల రద్దీని క్రమబద్ధీ కరించేందుకు రూ. 39. లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గురువారం ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ప్రారంభించారు. పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే ఎమ్మిగనూరు కూడలి మరియు భీమాస్ కూడలి వద్ద ఈ అత్యాధునిక సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసిన అనంతరం సిగ్నల్స్ పనితీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ సిగ్నల్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కెమెరాలను అమర్చడం జరిగిందని, దీనివల్ల ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే దానంతట అదే వారి మొబైల్‌కు చలాన్ జనరేట్ అవుతుందని హెచ్చరించారు. వాహనదారులు విధిగా క్రమశిక్షణ పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, డీఎస్పీ హేమలత తదితర అధికారులు పాల్గొన్నారు. సిగ్నల్స్ అందుబాటులోకి రావడంతో పట్టణంలో ట్రాఫిక్ కష్టాలు తీరతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సర్పంచ్ కి పతి వియోగం



**ప్యాపిలి జనవరి29 ప్రభాతవార్త:**

మండలంలోని చంద్రపల్లి గ్రామ సర్పంచ్ జొన్నగిరి సరోజమ్మ కీ పతి వియోగం కలిగింది.ఆమె భర్త జొన్నగిరి వెంకట నాగిరెడ్డి (78) మృతి చెందారు. ఊపిరి తిత్తుల వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతూ కర్నూలులోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. స్వగ్రామమైన చంద్రపల్లి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహిం చారు. రాజకీయాలకు అతీతంగా నేతలు,అధికారులు గ్రామానికి వెళ్లి సర్పంచ్ సరోజమ్మని ఓదార్చారు.మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, న్యాయవాది నాగభూషణ్ రెడ్డి, బేతంచర్ల మున్సిపల్ చైర్మన్ చలంరెడ్డి, ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, గ్రామ టిడిపి నేత లక్ష్మీనారాయణ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే బోండా ఉమ, మాజీ ఎమ్మెల్యేలు గంగుల నాని, ఎస్వీ మోహన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు. అంత్యక్రియల్లో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.సర్పంచ్‌భర్తగా గ్రామానికి తాగునీటి సమస్య తీర్చడంలో వెంకట నాగిరెడ్డి కృషి చేశారని పలువురు గుర్తుకు తెచ్చారు..

## పులికనుమ ప్రాజెక్టు నుండి సాగునీరు విడుదల ..!

**: జల హారతి ఇచ్చి నీటిని విడుదల చేసిన టిడిపి నేతలు..**

**: ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం..**

**: టిడిపి నేతలు రామకృష్ణారెడ్డి , రమాకాంత్ రెడ్డి**

**పెద్దకడబూరు జనవరి 29 ప్రభాతవార్త :**

మండల పరిధిలో బాపులదొడ్డి సమీపంలో ఉన్న పులికనుమ ప్రాజెక్టు నుండి ఎల్ ఎల్ సి కాలువకు గురువారం టిడిపి మంత్రాలయం ఇంచార్జి సోదరుడు రామకృష్ణారెడ్డి, టిడిపి రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి బసలదొడ్డి ఈరన్న , మండల కన్వీనర్ జి మల్లికార్జున లు సాగునీరు న విడుదల చేశారు ముందుగా ప్రాజెక్టుపై ఉన్న గేట్ల దగ్గర ప్రత్యేక పూజలు చేసి జలహారతి ఇచ్చి దిగువకు నీటిని వదిలారు. వారు మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం గేట్లు నిర్మాణ పనులు ఉన్నందున నీళ్ల బంద్ చేయడం జరిగిందని రబీ సీజన్లో రైతులు వేసిన పంటలకు నీళ్ల అవసరం కాగ రైతుల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లామని రైతుల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇవ్వడంతో నేడు ఇంచార్జ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు నీటిని విడుదల చేశామన్నారు. రైతులకు కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అందుకు అనుకూలంగా రైతుల కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు ఎల్ ఎల్ సి సూపర్వైజర్లు మేస్త్రీలు భాస్కర్లు అలాగే టిడిపి నాయకులు సొసైటీ చైర్మన్లు మీసేవ ఆంజనేయులు కందనాతి నరసప్ప క్లస్టర్ ఇంచార్జి మురళీకృష్ణ మల్లికార్జున వీరేష్ గౌడ్ లక్ష్మన్న సాగునీటి సంఘం అధ్యక్షులు సత్య గౌడ్ చాకలి నారాయణ నరసింహులు నర్సిరెడ్డి తోవి ఈరన్న కేశవ మోద్దీన్ పటేల్ నరేష్ వివిధ గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఉమ్మడి జిల్లాల నాయకులతో.. ముఖ్య సమావేశం

**కర్నూలు అర్బన్ జనవరి 29 ప్రభాతవార్త :**

ఫిబ్రవరి 5 వ తేదీ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు నంద్యాల వైసీపీ అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు.ఆయన స్వగృహం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం రెండు జిల్లాలకు సంబంధించిన సాగు త్రాగు నీటి ప్రాజెక్టుల పై చర్చించామని,సీమకు అన్యాయం జరుగుతుంది, 1999 నుండి 2004 వరకు సీమ ప్రజలకు చంద్రబాబు అన్యాయం చేస్తూ వస్తున్నారనీ తెలిపారు.చంద్రబాబు హయాంలో ఎటువంటి సాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించలేదు.దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సాగు త్రాగునీరు ఎత్తిపోతల పథకాలను ప్రారంభించారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో సీమ ప్రాంత అభివృద్ధి కోసం రాయలసీమ ఎత్తిపోతల పథకం తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు 800 అడుగుల నీరు చేరక ముందే నీటినీ తరలిస్తున్నారు.వాటిని అరికట్టేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని



ప్రారంభించారు.సీమ ప్రజలకు సాగు, త్రాగు నీరు అందిస్తున్న వాటిని చంద్రబాబు అడ్డుకున్నారు.22 టిఎంసి సీమకు రావాలి అయితే వాటిని రాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో చంద్రబాబు అడ్డుకున్నారు.ఎత్తిపోతల పథకం పూర్తి చేయకపోతే కరువుతో అల్లాడుతుంది. రానున్న రోజుల్లో సీమ కు న్యాయం జరగాలంటే సీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలి.. ఈ ప్రాంత అభివృద్ధి జరగాలంటే గ్రేటర్ రాయలసీమ వాసులు నిరసన సభకు మద్దతు ఇవ్వాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాద్ భాషా, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కర్నూలు పార్లమెంట్ పరిశీలకుడు గంగుల ప్రభాకర్ రెడ్డి, నందికొట్కూరు ఇంచార్జ్ దారా సుధీర్, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి ఆదిమూలపు సతీష్, మైనార్టీ నాయకులు హమ్మద్ అలీఖాన్, కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 1న శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతుల మహత్సవం

**– నందవరం అమ్మవారి స్వరూపమే శ్రీశ్రీశ్రీచౌడేశ్వరిదేవి**

**– అంగరంగ వైభవంగా అలంకారం**

**నందికొట్కూరు, జనవరి 29, ప్రభాతవార్త:**

ఈ నెల 1వ తేదీన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతుల మహోత్సవానికి సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం 11 గంటలకు గంగ పూజ, రాత్రి 11 గంటలకు అమ్మవారి ఉత్సవ విగ్రహం బయలు దేరుతుందని, రాత్రి 02.22 నిమిషాలకు శుభపుష్కరాంశ మందు జ్యోతులు ప్రారంభమవుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. ఆలయ చరిత్ర వివరాల మేరకు పూర్వం నంద్యాల రాజ్యాన్ని నందన చక్రవర్తి పాలించేవారు. ఆయనకు బ్రాహ్మణోత్తములు ఒక రథాన్ని(తేరు) బహూకరించారు. ఆ రథంలో ప్రతిరోజు మహారాజు బ్రహ్మ మూహుర్తంలో కాశీకి వెళ్ళి స్నానం ఆచరించి పూజలు చేసి వచ్చేవారు. ఒక రోజు రాణి ప్రతి రాత్రి ఎక్కడికి పోతున్నారు చెప్పాలని పట్టుబట్టడంతో కాశీకి పోయివస్తున్నాని తెలిపారు. దీంతో మహారాణి నేను వస్తానని పట్టుబట్టడంతో మహిళలకు నిషేధం అక్కడికి వద్దని రాజు తెలిపిన ఆమె ససేమిరా అంటూ ఈశ్వరుడు పార్వతికి స్థానం ఇచ్చి అర్ధనారీశ్వరుడు అయ్యాడని, మహవిష్ణు తన భార్య లక్ష్మిదేవికి వక్షస్థలంలో స్థానం ఇవ్వగా బ్రహ్మ నాలుక మీద సరస్వతికి స్థానం ఇచ్చాడని చెబుతూ తనను రథంలో తీసుకెళ్ళాలని ఆమె కోరడంతో చక్రవర్తి రాణిని రథంలో కాశీకి తీసుకెళ్ళాడు. అక్కడ కార్యక్రమాలు పూర్తి అయ్యేలోగా రాణి(రజస్వల) కావడంతో మహిమ కలిగిన రథం కదలకుండా అక్కడనే నిలిచి పోయింది. దీంతో చక్రవర్తి తన రథాన్ని



ఎవరైన నడిపించ కలిగితే అర్ధరాజ్యం ఇస్తానని ప్రకటించారు. అప్పుడు బ్రాహ్మణోత్తములు చక్రవర్తి వద్దకు వచ్చి రథాన్ని యదావిధిగా నడిపిస్తామని చెప్పి వారు శ్రీచౌడేశ్వరిదేవిని వేడుకోగా అమ్మవారు వారి కోరికను కరుణించడంతో రథం యాధావిధిగా నంద్యాలకు చేరుకుంది. సదరు బ్రాహ్మణులు ఏడున్నర సంవత్సరాలకు రాజు దగ్గరికి వచ్చి అర్ధరాజ్యం ఇమ్మని కోరగా రాజు నిరాకరిస్తూ నేను చెప్పినట్లు సాక్ష్యం ఏమని ఎదురుతిరగడంతో బ్రాహ్మణులు ఎండిపోయిన చెట్టును చిగురింప చేశారు. అయిన రాజు ఒప్పుకోక పోవడంతో వారు కాశీలో శ్రీచౌడేశ్వరిదేవికి విశేష పూజలు చేశారు. దీంతో అమ్మవారు ప్రత్యక్షమై మీ కోరిక మేరకు నేను వస్తానని అయితే మీరు ముందు వెళ్ళాలని మీ వెనుక నేను వస్తానని మీరు ఎటువంటి పరిస్థితులలో వెనుకకు తిరిగి చూడకూడదని తెలిపారు. అలా నడుచుకుంటు నంద్యాల సమీపంలోని నందవరం కు వచ్చినప్పుడు బ్రాహ్మణులు అమ్మవారు వస్తున్నారా లేదా అని అనుమానంతో వెనుకకు తిరిగి చూడగా వెంటనే అమ్మవారు అక్కడే స్వయంభువగా నిలిచి పోయి మహాపుణ్య క్షేత్రంగా మారింది. నాటి బ్రాహ్మణ వంశస్తులే నేటి కర్ణిగ బ్రాహ్మణులుగా



వెలుగొందుతున్నారు. ఇది ఇలా ఉండగా పరమేశ్వరుడు తన కుమార్తె శ్రీచౌడేశ్వరీదేవి ఎక్కడికి వెళుతుందోనని ఆయన అనుసరిస్తూ రాగా నందరవంలో అమ్మవారు స్వయంభువుగా నిలిచి పోవడంతో పరమేశ్వరుడు మహానందిలో మహానందీశ్వరుడుగా (స్వయంభువుగా) వెలసినట్లుగా పురాణగాథలు వినిపిస్తున్నాయి. గతంలో దేశ ప్రధాని పి.వి. నరసింహ్మారావు నందవరంలో కారులో వెళుతుండగా ఆలయ సమీపంలో కారు నిలిచి పోవడం వలన ఆయన అమ్మవారిని దర్శించుకొని అలయ అభివృద్ధికి తోడ్పాటు అంధించారని చెబుతున్నారు. శ్రీనందవరం శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి స్వరూపమే నందికొట్కూరు పట్టణంలో శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవిగా వీరక్షత్రియల ఆధ్వర్యంలో అమ్మవారు పూజలు అందుకుంటున్నారు. జ్యోతుల మహోత్సవాల సంధర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు అధ్యక్షులు వీరనాల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చట్టా మురళీ, ఉపాధ్యాక్షులు దేశెట్టి శ్రీనువాసులు, కొప్పుల రమణ, కోశాధికారి పాణ్యం నాగరాజు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, భజనలు నిర్వహించారు.

## డిగ్రీ 3వ, 5వ సెమిస్టర్ల ఫలితాలలో.. రావుస్ విద్యార్థుల జయభేరి.

**ఎమ్మిగనూరు, జనవరి 29ప్రభాతవార్త:**

ఉత్తమ ఫలితాలు సాదించడంలో రావూస్ డిగ్రీ కళాశాల సొంతమని రావూస్ సీఈఓ తిరుమలరెడ్డి, సిఓఓ సుజనా రెడ్డి స్పష్టం చేశారు. రాయలసీమ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ మూడవ ఫిఫ్త్ సెమిస్టర్ హానర్స్ కోర్స్ ఫలితాలలో రావూస్ డిగ్రీ కళాశాలలో చదువుతున్నవిద్యార్థులు ప్రతిభనిచాట్టారు. అలాగే ఎమ్మిగనూరు టౌన్ టాపర్లుగా ప్రతిభ చాటారు. డిగ్రీ థర్డ్ సెమిస్టర్ బిఎస్సీ జువాలజీ గ్రూపులో ఎస్.మహమ్మద్ హర్షద్ 9.13, అలాగే ఫిఫ్త్ సెమిస్టర్ స్టాటిస్టిక్స్ హానర్స్ గ్రూపులో బి. సుకన్య 9.02 జిపిఎ లతో మార్కులు సాధించి టౌన్ టాపర్లుగా నిలిచారు. అంతేగాక వివిధ గ్రూపుల వారిగా ఫిఫ్త్ సెమిస్టర్ ఫలితాల్లో బిఎస్సీ హానర్స్ కోర్సులైన మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, బోటనీ, జువాలజీ గ్రూపులందు



95 శాతము, బీకామ్ హానర్స్ గ్రూపులో 76 శాతం, బిఏ హానర్స్ గ్రూపులైన పొలిటికల్ సైన్స్, హిస్టరీ, ఎకనామిక్స్, స్పెషల్ తెలుగు గ్రూపులందు 65 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే థర్డ్ సెమిస్టర్ ఫలితాల్లో బిఎస్సీ కోర్సులైన కంప్యూటర్ సైన్స్, బోటని, జువాలజీ 90 శాతము, బీకామ్ హానర్స్ గ్రూప్ లో 70 శాతం బిఏ హానర్స్ గ్రూపులైన పొలిటికల్ సైన్స్, హిస్టరీ, స్పెషల్ తెలుగు గ్రూపులలో 60 శాతము ఉత్తీర్ణత సాధించారు. థర్డ్, ఫిఫ్త్ సెమిస్టర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి, సిఓఓ సుజనా రెడ్డి, అకాడమిక్ డీన్ వీరేష్, కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, ప్రోగ్రామ్ ఇన్చార్జి విజయ్ కుమార్, ప్రెస్ ఇంచార్జి పాల్ రాజ్, నోడల్ ఆఫీసర్ శృతి ప్రియా, సీనియర్ అధ్యాపకులు వెంకటేష్, గోరంట్ల, నరసింహులు, విజయరాజ్, నూరిల్లా, సోమేష్, వీరేష్, సురేఖ, హరిణి, ధనుంజయ, గోవిందు ప్రత్యేకంగా అభినందించారు..

## మాజీ సీఎం జగన్ ను కలిసిన యువ నేత జయ మనోజ్ రెడ్డి

**ఆదోని క్రైమ్ జనవరి 29 ప్రభాతవార్త :**



ఆదోని వైఎస్ఆర్సీపీ మాజీ ఎమ్మెల్యే తనయుడు జయమనోజ్ రెడ్డి గురువారం మాజీ సీఎం, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ సంస్థాగత అంశాలు, ఆదోని జిల్లా ఏర్పాటు అంశంపై చర్చించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలకు అండగా నిలవాలని జగన్ సూచించినట్లు చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్నూలు జిల్లాలో వైసీపీ విజయాన్ని సాధిస్తామని జయమనోజ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు

## సీఎం రిలీఫ్ ఫండ్ మధ్యతరగతి వారికి ఒక వరం



**డోన్ రూరల్ జనవరి 29 ప్రభాతవార్త**

రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ మధ్యతరగతి వారికి ఒక వరం లాంటిదని డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు గురువారం పట్టణంలోని వైయస్ నగర్ కి చెందిన తగిలి శివ రంగనాథ్ హేమలత దంపతులకు చెందిన కుమారుడికి రెండు నెలల ఉన్నప్పుడు పేగు లో మడత ఉన్నందువలన ఇబ్బంది పడుతున్న బాలుడికి ఆపరేషన్ చేసి ఇబ్బందులు తొలగించడమైనది దంపతులు ఎమ్మెల్యేలు ఆర్థిక సహాయం కోరగా సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకోవాలని వారికి సలహా ఇవ్వడం జరిగింది సీఎం ఆపరేషన్ నుంచి స్పందించిన అధికారులు వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కింద 40 వేల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా బాలుడు తల్లిదండ్రులకు అందజేశారు ఈ కార్యక్రమంలో తాతగారులతో తెలుగుదేశం పార్టీ నాయకులు పరమేష్ వెంకటరాముడు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం:

**: ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్**



**క్రిష్ణగిరి,జనవరి29,ప్రభాతవార్త :**

ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ అన్నారు.గురువారం మండల పరిదిలోని అమకతాడు గ్రామంలో మన ఊరికి మన ఎమ్మెల్యే కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్బంగా ప్రజలతో గ్రామంలో రచ్చబండ వద్ద వారి సమస్యలను తెలుసుకున్నారు.ప్రత్యక్షంగా వారి సమస్యలను విన్నారు.అనంతరం ఎరి నుంచి అర్జీలను స్వీకరించారు.వీటిని క్షణ్ణంగా పరిశీలించి అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కారం అయ్యేలా చేస్తామన్నారు.గ్రామంలోని ప్రజలు పింఛన్ల కోసం,భూసమస్య లు మీద దరఖాస్తులు ఇచ్చారు.కొంతమంది ఇండ్ల కావాలన్నారు. గ్రామంలోని సి.సి రోడ్లు కావాలనిదరఖాస్తులుఅందాయి.అదికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరిస్తామన్నారు. అనంతరం సభలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేశామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అన్నారు.గత ప్రభుత్వం అవినీతిలో కూరుకొని పోయి ఒదన్నారు.చివరకు మనమంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డును కూడ కల్తీచేశారన్నారు. మనం సమిష్టిగా మన గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్‌యార్డు చైర్మన్ యస్.కె నబిసాహెబ్,ఉప్పర సంఘం రాష్ట్ర డైరక్టర్ ఎల్వీప్రసాదు,మండల టి.డి.పి అధ్యక్షుడు దామోదర్‌నాయుడు,మండల సీనియర్ టి.డి.పి నాయకుడు మర్రిశ్రీరాములు,తెలుగుయువత అధ్యక్షులు రఫిసాహెబ్, కార్యదర్శి గురుస్వామి,గ్రామ టి.డి.పి నాయకులు వీరభద్రుడు, సుధాకర్, గుమ్మకొండ వెంకటేశు,హనుమంతు,వెంకటేశు,కర్లకుంట రామక్రిష్ణ, పుట్లూరు పుల్లన్న,ఉప్పరి రాముడు మండల టి.డి.పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ వార్తాపత్రిక దినోత్సవం.. శుభాకాంక్షలు

**కర్నూలు సీటీ జనవరి 28 ప్రభాతవార్త :**

వార్తా వాహిని జ్ఞానానికి.. జీవనవాహిని జనానికి జీవనాడి.. మనసులో నీకు కట్టాలే గుడినిను.. నా మస్తకంలో బంధించానో తిరుగుతుంది నా సుడి.. పోటి పరీక్షల్లో తప్పదు కదా నా గురి.. ఎందుకంటే నీవే కదా నా జనరల్ నాలెడ్జ్ ఝరి.. నీవే నా ప్రియ నేస్తం మరి రారు నీకు ఎవరూ సరి.. నా జీవితంలో నిను తాకి ఎక్కాను ఎవరెస్టు శిఖరం... నిను చదవకుండా నను ఆపడం కాదు ఎవరి తరం... నువ్వు ఒక్క రోజు రాకపోతే నాకు వస్తుంది జ్వరం... నీకై క్షణం క్షణం ప్రతి క్షణం.. మహిళామణుల వీర గాథలతో నాలో స్ఫూర్తిని నింపావు... కష్టాలను జయించి విజయం సాధించిన వారి ఇంటర్వ్యూలతో నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపావు.. నా ప్రతిభకు నా ఊహలకు ఆశల పల్లకికీ రెక్కలు తొడిగావు.. నా వార్త పత్రిక. నీవల్ల నేనయ్యాను సరస్వతీ పుత్రిక... నీతో నా బంధం విడదీయలేనిది ఇక... నీవే నాలోని విజ్ఞాన గనికి ప్రతీక.. నీవే నా సర్వస్వం అయ్యావు.. నను నవ్వించే,ఏడిపించే నడిపే పూల నావయ్యావు... పదో తరగతిలో



ఫలితాల్లో నన్ను మెరిపించావు. మా నాన్న మనసును మురిపించావు. డీఎస్సీ ఫలితాల్లో నన్ను గెలిపించావు... నా కథలు, కవితలు, పాటలు, చిత్రలేఖనాలను, నీ మనసులో ముద్రించావు. నీలో నన్నుదాచుకున్నావు. నిన్ను చూడనిదే నామనసు ఒప్పుకోదు. పెద్దలకేమో పొద్దుపోదు. ఆదివారం వస్తే నీకై మా ఇంట్లో తప్పదు పోరు. ఏం చేద్దాం నీ మాయ మరి. పోరుబాటను చూపింది నీవేగా మరీ మరి. ఏం మాయ చేశావే నను నీ మైకంలో ముంచేశావే ఓ నా ప్రియ వార్తాపత్రిక. నీకు హ్యాట్సాఫ్.




**డి హసీనాబీ ఎస్ జి టి టీచర్ , జడ్పీ హెచ్ ఎస్ అల్లూరు గ్రామం నందికొట్కూరు మండలం నంద్యాల జిల్లా**